RNI Reg-No. 69176/96

నేటి మనదేశం

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 199 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శనివారం 21-02-2026 పేజీలు : 12 వెల: 1-00

ఎల్బీనగర్ చట్నీస్ హోటల్‌లో పేలుడు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో పేలుడు సంభవించింది. భారీ శబ్దానికి వినియోగదారులు మిగతా 2లో..

సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ
- ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ఆర్ఎన్ఎ): గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో మిగతా 2లో..

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు..అభినందించిన శశిథరూర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ఆర్ఎన్ఎ): ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు. పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని మిగతా 2లో..

వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు

డిపిఆర్‌వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డి.పి.ఆర్.ఓ.లను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక ఆదేశించారు. శుక్రవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ పక్రియ విధి విధానాలపై డి.పి.ఆర్.ఓ.లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జి.ఓ. నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పి.ఆర్.ఓ.లకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవుడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల పక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో మిగతా 2లో..

స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

ప్రభుత్వం పరిశీలిస్తోందన్న మంత్రి జూపల్లి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెళి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి మిగతా 2లో..

అమీర్‌పేటలో అగ్నిప్రమాదం

కోచింగ్ సెంటర్‌లో చిక్కుకున్న విద్యార్థులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని ఆదిత్య ఎన్‌క్లేవ్ భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కాంప్లెక్స్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో మంటలు చెలరేగాయి. దీంతో పలువురు విద్యార్థులు అందులో చిక్కుకుపోయారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. నిచ్చెన సాయంతో ఫైర్ సిబ్బంది 60 మందిని కిందికి దించారు. నీలగిరి బ్లాక్‌లోని షాపులను మిగతా 2లో..

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు

10కోట్లు డిమాండ్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్

ముంబై, ఫిబ్రవరి 20 (ఆర్ఎన్ఎ): బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు వచ్చాయి. 10 కోట్లు ఇవ్వాలని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపు వచ్చినట్లు తెలుస్తోంది.అమెరికాలో రిజిస్టర్ అయిన ఫోన్ నెంబర్ నుంచి వాయిస్ నోట్ రూపంలో బెదిరింపు వచ్చిందని ఓ మీడియా కథనం పేర్కొన్నది. ఈ కేసులో ముంబై పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. క్రైం బ్రాంచ్ నేతృత్వంలో దర్యాప్తు మొదలైంది. నెంబర్ ఎక్కడిదో కనుక్కొనేందుకు అమెరికా భద్రతా సిబ్బందితో మిగతా 2లో..

కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి అస్వస్థత

హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు

(ఫైల్ ఫొటో)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

- పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
- వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
- హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ఆర్ఎన్ఎ): ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరస్పర నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానిం చింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా మిగతా 2లో..

ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రిపాలు

మెదక్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): జిల్లాలోని రేగోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. దాంతో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం గుడ్డు కూర తిన్నారు. అయితే అదే గుడ్డు కూరను రాత్రికి పులుసగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించినట్లు తెలుస్తోంది. తద్వారా 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం పది విద్యార్థులు తిరిగి కోలుకున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

మొదటి పేజీ తరువాయిలు

ఎల్బీనగర్ చట్నీస్ హోటల్‌లో పేలుడు

పరుగులు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు హోటల్ సిబ్బందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇడ్లీ స్టీమర్‌లో పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న ఎల్బీనగర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అధిక వేడిమి కారణంగానే స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు పేలుడు సంభవించిన కిచెన్‌ను పరిశీలించాయి. ఇడ్లీ స్టీమర్ వేడెక్కడంతోనే పేలుడు సంభవించిందా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేటలో అగ్నిప్రమాదం

మూసివేయించారు. కోచింగ్ సెంటర్‌లోని విద్యార్థులను పంపించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్యానెల్ బోర్డులో షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. మూడు అంతస్తు వరకు మంటలు వ్యాపించినట్లు పోలీసులు తెలిపారు. పై అంతస్తులోని కొన్ని ఐటీ సంస్థల్లో ఉన్న కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు మెట్ల మార్గం ద్వారా బయటకు వచ్చారు. మరికొందరిని అగ్నిమాపక సిబ్బంది బాల్కనీ ద్వారా, మెట్ల ద్వారా సురక్షితంగా కిందకు చేర్చారు. ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు.

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు

పోలీసులు టచ్‌లో ఉన్నారు. బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించే పనిలోపడ్డారు. సాంకేతిక ఆధారాల కోసం అధికారులు వెతుకుతున్నారు. కాల్ డేటా రికార్డులు, డిజిటల్ ఆనవాళ్లను పరిశీలిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌కు భద్రతను పెంచనున్నారు. గతంలో కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులకు పాల్పడింది. ఆ గ్యాంగ్ అనేక మంది సెలబ్రిటీలను బెదిరించిన దాఖాలు ఉన్నాయి.

వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు

అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని డి.పి.ఆర్.ఓ.లను ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో అక్రిడిటేషన్ జారీలో ఏమైన సమస్యలు ఉంటే స్పెషల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు, సంబంధిత సిబ్బంది హాజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది లేవనెత్తిన అంశాలపై మీడియా రిలేషన్ విభాగం అధికారులు డి.ఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు.

సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

(మొదటి పేజీ తరువాయి)

ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్లు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని

రేషన్ బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు

బాగ్ లింగంపల్లి గోదాములో ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): పేద ప్రజలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యంతో భోజనం చేయాలన్న మహత్తర సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి మరియు ఎక్స్-ఆఫిషియో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. బియ్యం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని ఆయన అధికారులను కఠినంగా ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సివిల్ సప్లైస్ గోదామును కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ÷ూదాపు రెండు గంటలపాటు గోదాములో నిల్వ ఉన్న బియ్యం సంచులను యాదృచ్ఛికంగా తెరిపించి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం, తేమ శాతం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గోదాముకు వచ్చిన బియ్యాన్ని స్వీకరించే దశలోనే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిల్వలను తిరస్కరించాలని గోదాం ఇన్‌చార్జీలకు సూచించారు. ఈ విషయంలో ఏం మాత్రం రాచి పడిన కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. ప్రజలకు చేరే ప్రతి బియ్యం గింజ నాణ్యమైనదిగా ఉండేలా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత కోసం స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్?అవుట్‌వర్డ్ వివరాలు, రవాణా రికార్డులను కమిషనర్ పరిశీలించారు. రేషన్ షాపులకు బియ్యం సరఫరాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ÷రిళిదాములో పని చేస్తున్న హమాలీలతో మాట్లాడిన కమిషనర్ గారు వారి పనివాతావరణం, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 'ప్రజల విశ్వాసమే మా బలం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నాణ్యతే ప్రమాణం కావాలి. రేషన్ బియ్యం విషయంలో చిన్న తప్పిదం కూడా సహించమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో హైదరాబాద్ జిల్లా మేనేజర్ కె. సాయి అరుణ్, అదనపు జిల్లా మేనేజర్ దీప్తి, గోదాం ఇన్‌చార్జీలు గోపాలకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం

పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు పోరాడుతా: కరాటే కళ్యాణి స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం.. పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు పోరాడుతానని కరాటే కళ్యాణి స్పష్టీకరించారు. హిందూ దేవుళ్లనే కాకుండా.. భారతదేశ ఔన్నత్యాన్ని కించపరిచే విధంగా తెలుగు యూట్యూబర్ 'నా అన్వేషణ' అన్వేశ్ వ్యాఖ్యలు చేశారని ప్రముఖ సినీ నటి కరాటే కల్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్వేశ్ లాంటి వారిని ఉపేక్షించకూడదని హెచ్చరించారు. ఫాలోవర్స్ ఉంటే ఏది మాట్లాడితే అది చెల్లుబాటు అవుతుందని అనుకుంటే కుదరదని వార్నింగ్ ఇచ్చారు. హిందూ దేవుళ్లను కించపరిచినందుకే అన్వేశ్‌పై కేసు పెట్టామని.. తమ ఫిర్యాదుతో పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని కరాటే కల్యాణి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. అన్వేశ్ జీరోకు వచ్చారని.. ఎక్కడ స్టార్ట్ అయ్యారో.. అక్కడికే రావాలన్నది తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. అన్వేశ్‌లో మేకపోతు గాంభీర్యం కనిపిస్తోందని విమర్శించారు. యూట్యూబ్ పోతే ఫుడ్డు లేదన్న భయం అతనికి పట్టుకుందని కరాటే కల్యాణి ఎద్దేవా చేశారు. ఇన్‌స్టాగ్రామ్ బ్యాన్ అయ్యాక బుర్ర లేకుండా అతను మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అన్వేశ్ మానసిక స్థితి కూడా బాగోలేదని చెప్పుకొచ్చారు. అన్వేశ్ పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు తన పోరాటం కొనసాగుతోందని స్పష్టం చేశారు. అన్వేశ్‌ను భారతదేశం రప్పించడమే తమ లక్ష్యమని కరాటే కల్యాణి పేర్కొన్నారు.

కర్రెగుట్టలో పేలిన ఐఇడి బాంబు

జవాన్‌కు తీవ్ర గాయాలు..హైదరాబాద్‌కు తరలింపు

ములుగు, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): జిల్లాలోని వెంకటాపురం మండలం తెలంగాణ , చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని పామునూరు సమీపంలోని కర్రెగుట్టలో జవానులు సెర్చ్ ఆపరేషన్ చేస్తుండగా ఐఈడీ బాంబు పేలి జవానుకు గాయాలయ్యాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కర్రెగుట్టల్లోని పామునూరు, జెల్లా గ్రామాల సమీపంలో 39 బెటాలియన్ సీఆర్పీఎఫ్ బృందాలు శుక్రవారం సెర్చు అపరేషన్ నిర్వహించాయి.

వైశ్యరాజు జ్యూయలర్స్‌ను ప్రారంభించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): దిల్‌సుఖ్‌నగర్‌లో వైశ్యరాజు జ్యూలర్స్ వారి నూతన షోరూంను శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి పూజా కార్యక్రమానికి విచ్చేసి షోరూంను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శ్రేయోభిలాషులు, ప్రముఖులు హాజరయ్యారు.

జీవన్ రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి

కాంగ్రెస్ అధిష్టానానికి జగ్గారెడ్డి వినతి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కష్ట కాలంలో పార్టీతో ఉన్న జీవన్ రెడ్డికి గౌరవం ఇచ్చే విధంగా పార్టీ హైకమాండ్ చొరవ తీసుకోవాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. జగ్గారెడ్డి తాజాగా మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు మీడియా ద్వారా తెలియజేస్తున్నా. జీవన్ రెడ్డికి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయారు. కాంగ్రెస్ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉన్నాడు. రాజకీయంగా జీవన్ రెడ్డికి ఎన్నో ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్‌తోనే ఉన్నారు. కష్ట కాలంలో పార్టీలో ఉన్న జీవన్ రెడ్డికి అవమానం జరగకుండా కాంగ్రెస్ పెద్దలు చొరవ చూపాలి. జీవన్ రెడ్డికి గౌరవం వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిని కోరుతున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో, జీవన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఫుడ్ పాయిజన్ అయిందని జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు వెల్లడించారు. నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.

గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు

నోడల్ అధికారుల నియామకానికి ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): గురుకుల విద్యార్థుల సంక్షేమంపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే నోడల్ అధికారుల నియామకానికి ఆదేశాలు జారీ చేసింది. డిటైల్డ్ ఎంక్వైరీ క్యాలెండర్ సిద్ధం చేయాలని సూచించింది. జిల్లా షెడ్యూల్ ప్రకారం.. తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆకస్మిక సందర్శనలతో పాటూ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది. తనిఖీ నివేదికలను వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అధికారులు తీసుకున్న చర్యల వివరాలు వెంటనే తెలియజేయాలని హుకుం జారీ చేసింది. ప్రతి నెలా 5వ తేదీలోపు నివేదిక సమర్పణని తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

Truhome FINANCE

ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్ట్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051,
Tel : 1800 102 4345. **వెబ్‌సైట్ :** http://www.truhomefinance.in
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోప్ రోడ్డు, అల్వార్‌పేట, తేనాంపేట చెన్నై-600018.

అపెండిక్స్- IV-A [రూల్ 8(6)కు ఉన్న ప్రొవిజన్ చూడండి] **స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు నోటీస్**

సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు నియమం 8(6) సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 (పేర్కొన్న నియమాలు) అనుసరించి ఈ క్రింద వివరించిన స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు ఈ-వేలం విక్రయ నోటీస్. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకముగా రుణగ్రహీతలకు/తనఖాదారులకు మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా ఈ క్రింద వివరించబడిన ఆస్తులు ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్‌ఫైనాన్స్ లిమిటెడ్) వారికి తనఖా పెట్టబడినవి/చార్జ్ చేబడినవి. ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి గారు సదరు ఆస్తులను భౌతికంగా స్వాధీనపరుచుకొన్నారు. కావున వాటిని "ఉన్నవి ఉన్నట్లు", "ఎలా ఉంటే అలా" మరియు "అక్కడ ఏమి ఉన్నా గాని" అనే పద్ధతిలో ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు పబ్లిక్‌లో పేర్కొన్న సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు మరియు హామీదారులు నుండి బాకీ ఉన్న సొమ్మును రికవరీ చేసుకొనుటకు తేది **10-03-2026** న ఉ॥ 11-00 గం॥ నుండి 1-00 గం॥ మధ్య ఈ-వేలం ద్వారా అమ్మకం చేస్తున్నారు. కావున రుణగ్రహీతలు మరియు హామీదారులుకు తెలియచేయునది ఏమనగా, బాకీ ఉన్న సొమ్ము స్థిర ఆస్తుల యొక్క క్లుప్త వివరణ మరియు ఆస్తులపై ఉన్న భారాలు, స్వాధీన విధానము, రిజర్వ్‌ధర మరియు ధరావతు సొమ్ము, వేలం జరిపే తేది మరియు సమయము ఈ క్రింద ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు/ తనఖాదారుల పేర్లు	డిమాండ్ నోటీసు తేది మరియు రికవరీ మొత్తం	రిజర్వు ధర(రూ.) & బిడ్ ఇంక్రిమెంట్	వేలం తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి (ఎఒ మరియు డిసిఖిజల్ టీమ్)
1. శ్రీ పాలాస వెంకటేశం పై, S/o నారాయణ 2. శ్రీమతి పాలాస నైలజ W/o పాలాస వెంకటేశం ఇరువురి నివాసం: ఇం.నెం. 1-4-514/ఎ/1, వార్డు నెం.1, బ్లాక్ నెం.4, కామారెడ్డి, నిజామాబాద్ రైల్వే గేటు, కామారెడ్డి నిజామాబాద్, తెలంగాణ, ఇండియా 503111 STUHNZBD0000152 & SBTHNZBD0000144 **స్వాధీనత తేది & విధానం** **27 నవంబర్ 2025 భౌతిక స్వాధీనత** **ఇతర తాకట్టు వివరాలు** తెలియదు	డిమాండ్ నోటీసు : 11-08-2025 రూ. 1053865/- (రూపాయలు పది లక్షల యాభై మూడు వేల ఎనిమిది వందల అరవై ఐదు మాత్రమే) & రూ. 3957881/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల ఎనభై ఒక్కటి మాత్రమే) 31-07-2025 నాటికి లోన్ ఖాతా నెం. STUHNZBD0000152 & SBTHNZBD0000144	రూ. 34,40,000/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల నలభై వేలు మాత్రమే) **బిడ్ ఇంక్రిమెంట్** రూ. 10,000/- (పదివేల రూపాయలు మాత్రమే) మరియు ఇతర అనేకములు **ధరావతు సొమ్ము, ఐదు (ఇయమ్‌డి) (రూ.)** రూ. 3,44,000/- (రూపాయలు మూడు లక్షల నలభై నాలుగు వేలు మాత్రమే) ఇయమ్‌డి సమర్పించుటకు చివరి తేది 09 మార్చి, 2026 సమయం ఉ॥ 10 నుండి సా॥ 05.00 వరకు	10 మార్చి 2026 వేలం సమయం: ఉదయం 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 గం.	శ్రీ సతీష్ & రాజుదుర్గా ప్రసాద్ మొబైల్:9849225412 9550869343 ఆస్థిని పరిశీలించుకొనుటకు తేది: 09-మార్చి-2026

ఆస్థి వివరాలు

నేటి మనదేశం సంపాదకీయం

ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు!

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

మత్స్యావతార అలంకారంలో నారసింహుడు

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా చేపట్టారు.దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రా భరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురంలో బాలయ్యకు నివాసం

కొత్త ఇంటి నిర్మాణానికి భార్యతో కలసి శంకుస్థాపన

హిందూపురం,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): హిందూపురం శాసనసభ్యులు, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారు. శుక్రవారం సతీమణి వసుంధర దేవితో కలిసి ఎమ్మెల్యే బాలకృష్ణ సొంతింటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. హిందూపురంలో హ్యాట్రిక్ విజయంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ ఇన్ని రోజులు ఇక్కడ అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలో ఓ ఇంటి వాడవుతున్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచిన ఎమ్మెల్యే బాలకృష్ణ.. నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుంచి వచ్చి వెళుతుంటారు. అయినా నియోజకవర్గ ప్రజలు కానీ, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే బాలకృష్ణ ఎప్పుడు హిందూపురం వచ్చిన అంతే ఉత్సాహంతో ఉంటున్నారు. ఇటీవల ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణపై సంచలన ఆరోపణ చేశారు. హైదరాబాదులో ఉండే బాలకృష్ణ, హిందూపురంలో పరిపాలిస్తున్నా రంటూ విమర్శించారు. వారు చేసిన కామెంట్స్ హిందూపురంలో ప్రకంపనలు పుట్టించాయి. ప్రత్యర్థులకు హిందూపురంలో తాను స్థానికుడిని కాదు అని చేస్తున్న వ్యాఖ్యలకు.. అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్ణయించుకున్నారు. దీంతో హిందూపురం పట్టణంలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. హిందూపురం సమీపంలోని వన్నమ్మ కాలనీలో సర్వే నెంబర్ 445లో 81 సెంట్ల భూమిని ఎమ్మెల్యే బాలకృష్ణ కొనుగోలు చేశారు. ఆ స్థలంలో మూడంతస్తుల భవనంతో పాటు.. స్విమ్మింగ్ పూల్, ఆహ్లాదకరమైన ఉద్యానవనం, ఇతర సౌకర్యాలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం. తమ అభిమాన నటుడు, హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ కొత్త ఇల్లు ఎలా ఉంటుందో అని హిందూపురంలో ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

తిరుమలకు నెయ్యి సరఫరాపై వైసిపి వాయిదా తీర్మానం

చర్చ జరిగితేనే నిజాలు తెలుస్తాయన్న విపక్షనేత బొత్స

అమరావతి,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. తిరుపతి లడ్డూ ప్రసాద అంశం, హెరిటేజ్ సంస్థకి అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ, టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై సభలో చర్చించాలని కోరుతూ వాయిదా తీర్మానం చేశారు. శాసనమండలికి ర్యాలీ వచ్చిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు.. భోలే బాబా.. చంద్రబాబా.. చంద్రబాబా.. ఆలీబాబా అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. ఇందాపూర్, హెరిటేజ్ లింకులపై చర్చించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. శ్రీవారి లడ్డూపై చంద్రబాబు నిందలు మోపారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. దేవదేవుడి ధనాన్ని లూటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. బాబు ప్రభుత్వం పెట్టిన డొల్ల బ్జడెట్‌పై చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

మండలిలో వైసిపి మహాపచారం

- చెప్పులు, షూస్ వేసుకుని దేవుడి ఫొటోల ప్రదర్శన
- మండలి ఛైర్మన్ ఛాంబర్ ముందు కూటమి నేతల నిరసన

అమరావతి,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): ఏపీ శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోలను ప్రదర్శించడాన్ని కూటమి సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఛైర్మన్ ఛాంబర్ వద్ద మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఎన్డీఏ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వైకాపా చేసిన మహాపచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, గొట్టిపాటి రవి, రామానాయుడు, కొల్లు రవీంద్ర, కూటమి ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నారు. హిందు మతాన్ని అవమానించారని ఛైర్మన్‌కు మంత్రులు తెలిపారు. ఇలాంటి చర్యను ఛైర్మన్ ఎలా అంగీకరిస్తారని నిలదీశారు. వైకాపా చేసింది తప్పేనని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు స్పష్టం చేశారు. వైకాపా సభ్యులను పిలిచి మాట్లాడతానని ఛైర్మన్ తెలిపారు. బహిరంగ క్షమాపణలు చెప్పించి లెంపలేసుకునేలా చేయాలని కూటమి సభ్యులు డిమాండ్ చేశారు. చట్టసభ సాక్షిగా వైకాపా సభ్యులు హిందువుల మనోభావాలు దెబ్బతీశారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. హిందూ మతాన్ని రెచ్చగొట్టేలా వైకాపా ప్రవర్తించిందని మండిపడ్డారు. హద్దులు దాటి ప్రవర్తించి దేవదేవుడు పట్ల మహాపచారానికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రతిపక్ష ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు ఎంతో కలచివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగటం తగదన్నారు. సంయమనం పాటించే కొద్దీ రెచ్చగొడుతున్నారని.. హిందువుల పట్ల వైకాపా విధానం ఇదేనా అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి పట్ల తమ పార్టీ విధానం ఇదేనని జగన్ చెప్తున్నారా..? అని ప్రశ్నించారు. హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పేవరకు విషయాన్ని వదిలిపెట్టమని హెచ్చరించారు. జగన్ డైరెక్షన్‌లోనే వైకాపా ఎమ్మెల్సీలు స్వామి వారిని తీవ్రంగా అవమానించారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మండిపడ్డారు. జనసేన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని నిర్లక్ష్యంగా విసిరేయడం తేలిగ్గా తీసుకునే విషయం కాదని ధ్వజమెత్తారు. జాతి క్షమించరాని నేరానికి వైకాపా సభ్యులు, జగన్ పాల్పడ్డారని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు దుయ్యబట్టారు. సభ వాయిదా పడగానే వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను ప్లకార్డులతో పాటు విసిరేసి వెళ్లారని ఆయన ఆరోపించారు. భారతజాతికి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వరస్వామి అంటే ఇంత చులకన భావమేంటని మండిపడ్డారు.

తొందరేమీ లేదు..అన్నింటికీ మూల్యం తప్పదు

తన ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబటి

గుంటూరు,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): తొందరేమీ లేదు.. అన్నింటికి మూల్యం చెల్లించుకునే సమయం వస్తుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పర్మిషన్ తీసుకునే నల్లపాడు వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లాను. టీడీపీ నేతలు కర్రలు, రాడ్లు తీసుకుని నా కారు మీదకు వచ్చారు. టీడీపీ నేతలు కట్టిన ఫ్లెక్సీని చించలేదు. ఇది మంచి సాంప్రదాయం కాదని చెప్పా. గూండాలు 4 గంటల పాటు బీభత్సం సృష్టిస్తే పోలీసులు ఏం చేశారని అంటూ ఆయన ప్రశ్నించారు. పోలీసులు, గూండాలు ఏకమై దారుణంగా ఇంటిపై దాడి చేశారు. ఆ మాట అనడాన్ని నా అంతరాత్మ ఒప్పుకోలేదు.. నేను బాధపడ్డాను. టీడీపీ నేతలు తిడుతున్నారనే ఉద్దేశంతో మాట అన్నాను. బ్యాచ్‌లుగా బ్యాచ్‌లుగా నా ఇంటిపై దాడి చేశారు. ఇంట్లో నా పిల్లలు, నా మనవళ్లు ఉన్నారు. పోలీసులు సాక్షిగానే నా ఇంటి మీద దాడి చేశారు. నాలుగు గంటల పాటు నా ఇంటి మీద కరాళ నృత్యం చేశారు. పోలీసులు రక్షణ కల్పించలేక పారిపోండి అన్నారు. ఇదిలావుంటే అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి.. బుధవారం బెయిల్‌పై విడుదలైన అంబటి రాంబాబు తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, టీడీపీ రౌడీ మూకలు తన ఇంటిని ధ్వంసం చేసిన తీరు, హత్యాయత్నం, పోలీసుల నిర్లిప్త వైఖరి, కొంతమంది పోలీసు అధికారుల అత్యుత్సాహం వంటి అంశాలను వైఎస్ జగన్‌కు వివరించారు. తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్టపరంగా ఎదుర్కొందామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. అధికార పార్టీకి ఒత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసు అధికారుల తీరును జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల పక్షాన, ప్రజల తరుపున చేస్తున్న పోరాటంలో ఎదురయ్యే ఆటంకాలు, వేధింపులు ధీటుగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలుద్దామని, పార్టీ నాయకులు, క్యాడర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ భేటీలో అంబటితో పాటు ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్

లండన్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్- విండ్సర్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎప్‌స్టీన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్‌పై బంధించి ఈ అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్‌బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్‌లోని ఫ్రాగ్మోర్ కాటేజ్‌లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆంధ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కొన్ని గంటలు విచారించిన అనంతరం ఆయన విడుదలయ్యారు. అయితే ప్రస్తుతానికి ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేదు.

డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

సంగారెడ్డి,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురిని ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అమీన్‌పూర్‌లోని ఓ మార్బుల్ షాపుపై దాడి చేశారు. నిందితుల వద్ద అక్రమంగా నిల్వవున్న 2.7 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి డ్రగ్స్ పెడలర్స్ తో పాటు డ్రగ్స్‌ను అమీన్ పూర్ పోలీసులకు అప్పగించారు. రాజస్థాన్‌కు చెందిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని నిందితుడిని త్వరలో పట్టుకుంటామన్నారు. ఎవరైనా డ్రగ్స్ కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు

ఎక్స్ వేదికగా హరీష్ రావు పోస్ట్

హైదరాబాద్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది నేటికి 12 ఏళ్ల అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ అకౌంట్‌లో ఓ ట్వీట్ చేశారు. బిల్ ఈజ్ పాస్డ్ అన్న టైటిల్‌తో ఓ ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన క్రమాన్ని తన పోస్టులో ఆయన వెల్లడించారు. 2014, ఫిబ్రవరి 20వ తేదీన తెలంగాణ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం దక్కినట్లు చెప్పారు. శాంతియుతంగా సాగిన స్వరాష్ట్ర ఉద్యమానికి సంకేత సూచకంగా బిల్లు పాసైనట్లు హరీశ్ రావు తన పోస్టులో పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైనట్లు చెప్పారు. కేసీఆర్‌తో కలిసి విక్టరీ సంకేతం చేస్తున్న ఫోటోను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కొన్ని దశాబ్దాల త్యాగం, పోరాటం, ఆత్మగౌరవం.. చివరకు కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్లు హరీశ్ తన ఎక్స్‌లో తెలిపారు. జై తెలంగాణ, జై కేసీఆర్ అన్నారు.

ట్రంప్ నిర్ణయాలపై విమర్శలు

ఇండో అమెరికన్లలో తీవ్ర అసంతృప్తి

వాషింగ్టన్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై ఇండో-అమెరికన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు మింగుడు పడడం లేదు. ఇప్పటికే అమెరికాలో ఆ దేశస్తులు రోడ్డెకకి నిరసనలు తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను నిర్వహిస్తున్న తీరును 55 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. కార్నెగి ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ విడుదల చేసిన '2026 ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ సర్వే'లో ఈ విషయం వెల్లడైంది.యూగవ్ భాగస్వామ్యంతో నవంబర్ 25, 2025 నుంచి జనవరి 6, 2026 మధ్యలో ఈ సర్వే జరిగింది. ఇందులో వెయ్యి మంది ఇండియన్ అమెరికన్లు పాల్గొన్నారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ట్రంప్

విధానాలను 55 శాతం మంది వ్యతిరేకించారు. వాణిజ్యం, వ్యూహాత్మక సహకారంలో నెలకొన్న విభేదాలు క్వాడ్ కూటమని, ఇండో-పసిఫిక్ లక్ష్యాలను దెబ్బతీశాయని వారు పేర్కొన్నారు. 25 శాతం మంది మాత్రం ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేదు. మరో 20 శాతం మంది ఆమోదించడం గమనార్హం. మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు ఈ ఆమోదరేటు 48 శాతంగా ఉండటం గమనార్హం.

యూకలిప్టస్ నూనెతో ప్రయోజనాలు బోలెడు

దగ్గు త్వరగా తగ్గుతుంది. ఇంకా..

యూకలిప్టస్ ఒక మొక్క, దాని ఔషధ లక్షణాలకు పేరుగాంచింది. ఇది చాలాకాలంగా ఆయుర్వేద మోనోలేయర్‌గా ఉపయోగించబడింది. ఆస్ట్రేలియా కు చెందిన యూకలిప్టస్ ఈ రోజు చాలా చోట్ల కనిపి స్తుంది. కేరళ, వయనాడ్ , ఇడుక్కి శీతాకా లాలలో యూకలిప్టస్ చెట్లు పుష్కలంగా ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో కూడా నీలగిరి మరియు కర్ణాటకలో అనేక యూకలిప్టస్ చెట్లు పెరుగుతున్నాయి.

యూకలిప్టస్ ఆయిల్, అనేక వ్యాధులకు ఉపయోగ పడుతుంది, చెట్టు యొక్క ఓవల్ ఆకారపు ఆకుల నుండి సేకరించబడుతుంది. ఆకు పరిమాణం ,ఆకారం జాతులు మరియు వయస్సు ప్రకారం మారుతుంది. ముఖ్యమైన నూనె తీసుకోవడానికి ఆకులను ఎండబెట్టి చూర్ణం చేస్తారు. నూనె తీసిన తరువాత, దానిని మందుగా ఉపయోగించే ముందు కరిగించాలి. యూకలిప్టస్ ఆయిల్ యొక్క అనేక ఔషధ లక్షణాలతో ఇవి కొన్ని ప్రయోజనాలు.

దగ్గు నుండి ఉపశమనం పొందుతుంది

సాంప్రదాయకంగా, యూకలిప్టస్ లేపనం దగ్గు నుండి ఉపశమనం పొందటానికి ఉపయోగించ బడింది. నేడు, యూకలిప్టస్ ఆయిల్ అనేక తీవ్రమైన దగ్గు మందులలో వారి క్రియాశీల పదార్థాలలో ఒకటి. ఉదాహరణకు, విక్స్. ఇందులో 1.2 శాతం యూకలిప్టస్ ఆయిల్, దగ్గు ఇతర పదార్థాలు ఉన్నాయి. జలుబు లేదా ఫ్లూకు కారణమ య్యే దగ్గు లక్షణాలను తొలగించడానికి మీరు మీ ఛాతీ మరియు గొంతుపై యూకలిప్టిక్ లేపనం కూడా వేయవచ్చు.

ఛాతీలోని శ్లేష్మం కదులుతుంది

చలి లేదా చలి లేకుండా కూడా మీరు మీ శరీరంలోని శ్లేష్మ పొరను ఉంచవచ్చు. యూకలిప్టస్ ఆయిల్ దగ్గు చికిత్సకు సహాయపడటమే కాకుండా, మీ ఛాతీ నుండి శ్లేష్మం నుండి ఉపశమనం పొంద డంలో సహాయపడుతుంది. యూకలిప్టస్ లేపనంతో ఆవిరిని పీల్చడం శ్లేష్మ పొరలను విడుదల చేయడా నికి సహాయపడుతుంది. అదే ప్రభావాన్ని పొంద డానికి యూకలిప్టస్ నూనెను ఛాతీకి వర్తించవచ్చు.

గాయాలను క్రిమిసంహారక చేయడానికి

గాయాలకు చికిత్స చేయడానికి, సంక్రమణను నివారించడానికి యూకలిప్టస్ ఆకులను ఉపయోగి స్తారు. పలుచన లేపనం చర్మం మంటతో పోరాడటానికి, వైద్యంను ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. మీరు యూకలిప్టస్ ఆయిల్ కలిగి ఉన్న క్రీములు లేదా లేపనాలను ఉపయోగిం చవచ్చు. మీరు చిన్న కాలిన గాయాలకు లేదా చిన్న గాయాలను ఆరబెట్టడానికి కూడా యూకలిప్టిక్ లేపనం వర్తించవచ్చు.

విశ్రాంతి శ్వాస

యూకలిప్టస్ నూనెతో ఆవిరిని పీల్చడం వల్ల ఆస్తమా మరియు సైనసిటిస్ వంటి శ్వాస పరిస్థితులు మెరుగుపడతాయి. ఈ చర్య శ్లేష్మం తగ్గించడమే కాకుండా శ్వాస తీసుకోవడంలో సహాయపడుతుంది. యూకలిప్టస్ ఉబ్బసం లక్షణాలను నివారించడంలో కూడా సహాయపడుతుంది. కానీ మరోవైపు, యూకలిప్టస్‌కు అలెర్జీ ఉన్నవారు వారి ఉబ్బసం గురించి ఆందోళన చెందుతారు.

చలిని చల్లార్చుతుంది

యూకలిప్టస్ యొక్క శోథ నిరోధక లక్షణాలు హెర్పెస్ యొక్క లక్షణాలను తగ్గిస్తాయి. జలుబుకు ఔషధంగా యూకలిప్టస్ నూనెను పూయడం వైద్యం ప్రక్రియను వేగవంతం చేస్తుంది. జలుబు నివారణకు యూకలిప్టస్‌తో తయారుచేసిన బామ్స్ మరియు లేపనాలు కొనుగోలు చేయవచ్చు.

దుర్వాసనకు వ్యతిరేకంగా

దుర్వాసనకు వ్యతిరేకంగా పుదీనా మాత్రమే ఉపశమనం కలిగించదు. యాంటీ బాక్టీరియల్ లక్షణాల కారణంగా, యూకలిప్టస్ ఆయిల్ నోటి వాసనకు కారణమయ్యే సూక్ష్మక్రిములతో పోరాడ టానికి కూడా ఉపయోగపడుతుంది. కొన్ని మౌత్‌వాష్‌లు, టూత్‌పేస్టులు యూకలిప్టస్‌ను క్రియా శీల పదార్థంగా కలిగి ఉంటాయి. యూకలిప్టస్ ఉత్పత్తులు దంత క్షయానికి కారణమయ్యే బ్యాక్టీరి యాతో పోరాడటానికి కూడా సహాయపడతాయి.

కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది

యూకలిప్టస్ ఆయిల్ కీళ్ల నొప్పులను తగ్గిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. యూకలిప్టస్ లేపనం ఆస్టియో ఆర్థరైటిస్ , రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి పరిస్థితుల నుండి నొప్పిని తగ్గించడానికి ఉపయో గించే మందులు, లేపనాలను కలిగి ఉంటుంది. యూకలిప్టస్ ఆయిల్ అనేక పరిస్థితులతో సంబంధం ఉన్న నొప్పి, వాపును తగ్గించడంలో సహాయప డుతుంది. ఇది వెన్నునొప్పి ఉన్నవారికి లేదా కీళ్ల లేదా కండరాల గాయాల నుండి ఉపశమనానికి సహాయపడుతుంది.

కట్టలను దూరంగా లాగడం

మరో ఆసక్తికరమైన ఉపయోగం ఏమిటంటే, యూకలిప్టస్ లేపనం కట్టలను వదిలించుకోవడానికి ఉపయోగపడుతుంది. దోమలను మాత్రమే కాకుండా ఇతర దోమ కాటును కూడా దూరంగా ఉంచడం ప్రయోజనకరం.

ఇవన్నీ మన ఆరోగ్యానికి ప్రమాద కరం. వ్యాధికి వ్యతిరేకంగా ఉత్తమమైన నివారణ వారి కాటును తొలగించడం. కట్టలను వదిలించు కోవడానికి ఒకటి లేదా రెండు చుక్కల యూకలిప్టస్ దిండు, మంచం మీద చల్లుకోండి. అలాగే, మంచం, దిండు కవర్ కడిగిన తరువాత, కొన్ని చుక్కల యూకలిప్టస్ నూనెను నీటిలో పోసి ఎండలో ఆరబెట్టండి.

రోజూ బెల్లం తినడం ఆరోగ్యానికి మంచిదేనా?

ఎలాంటి సమస్యలు వస్తాయ్?

బెల్లం అంటే చాలామందికి ఇష్టం. బెల్లంతో చేసిన వంటకాలనే కాదు, ఉత్తి బెల్లాన్ని కొరుక్కుని తినేం దుకు చాలామంది ఇష్టపడతారు. ఆరోగ్యమానికి మేలు చేస్తుందనే ఉద్దేశంతో చాలామంది దీన్ని రోజుకు రెండు మూడుసార్లు తింటుంటారు. మరి, రోజూ బెల్లం తినడం ఆరోగ్యానికి మంచిదేనా? దీని వల్ల శరీరానికి జరిగే మేలు ఏమిటీ? అతిగా తినడం వల్ల వచ్చే సమస్యలు ఏమిటీ? తదితర వివరాలను ఇప్పుడు చూద్దాం.

బెల్లం మంచిదే, కానీ..: బెల్లంలో ఐరన్, పొటాషియం, ప్రోటీన్ వంటి పోషకాలు ఉన్నమాట వాస్తవమే. అవి శరీరానికి మేలు చేస్తాయి. ఏదైనా సరే అతిగా తింటే అనార్థమే. ఆ సూత్రం బెల్లంకు కూడా వర్తిస్తుంది. ముఖ్యంగా డయబెటీస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు తప్పకుండా బెల్లానికి దూరంగా ఉండాలి. ఇది రక్తంలోని ట్రైగ్లిజరైడ్స్‌ను పెంచే ప్రమాదం ఉంది.

శరీరంలో బ్లడ్ సుగర్ లెవల్ పెంచేస్తుంది: స్వీట్స్ లేదా చక్కెరకు ప్రత్యామ్నంగా బెల్లం వాడొచ్చని చాలామంది భావిస్తారు. బెల్లం వల్ల మధుమేహం రాదని కూడా అనుకుంటారు. కానీ, అది అపోహ మాత్రమే. బెల్లం వల్ల మధుమేహం వచ్చే అవకాశం ఉంది. ప్రతి 100 గ్రాముల బెల్లంలో 10-15 గ్రామాలు ఫ్రక్టోజ్ ఉంటుంది. దీన్ని రోజు తింటే.. బ్లడ్ సుగర్ స్థాయిలు పెరిగిపోతాయి. కాబట్టి, డయబెటీస్ ఉన్నా.. లేకున్నా బెల్లానికి దూరంగా ఉండండి.

పరాన్నజీవులతో ప్రమాదం: బెల్లాన్ని కూడా చెరకుతోనే తయారు చేస్తారు. అయితే, చక్కెర తయారీలో పాటించే శుభ్రత బెల్లం తయారీలో ఉండదు. అపరిశుభ్ర పరిసరాల్లో బెల్లాన్ని తయారు చేస్తారు. అందువల్లా కంటికి కనిపించని సూక్ష్మజీ వులు, పరాన్నజీవులు ఉంటాయి. బెల్లం ఎక్కువగా తిన్నట్లయితే.. అవి శరీరంలోకి చేరి ఇన్ఫెక్షన్లను కలిగిస్తాయి. బెల్లం కొనేప్పుడు.. కాస్త శుభ్రంగా కనిపించే వాటిని ఎంచుకోవడం మేలు. బెల్లం అతిగా తినడం వల్ల ఫుడ్ అలర్జీలు కూడా రావచ్చు. కడుపు నొప్పి, జలుపు, దగ్గు, వికారం, తలనొప్పి, వాంతులు తదితర సమస్యలు రావచ్చు.

బరువు పెరుగుతారు: బెల్లం అతిగా తినడం వల్ల బరువు పెరిగే అవకాశాలున్నాయి. ఫుడ్ డైట్ తీసుకొనేవారు కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల సమస్య ఏమీ ఉండదని చెబుతారు. అయితే, మొతాదుకు మించి తీసుకుంటేనే అసలు సమస్య మొదలవుతుంది. బెల్లంలో ఫ్రక్టోజ్, గ్లూకోజ్‌లతోపాటు కొవ్వులు, ప్రోటీన్లు కూడా ఉంటాయి. వంద గ్రాముల బెల్లంలో సుమారు 383 కెలోరీలు ఉంటాయి.

మలబద్ధకం రావచ్చు: బెల్లం తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థను ఇది బలోపేతం చేస్తుంది. కానీ, అదేపనిగా తిన్నట్లయితే జీర్ణక్రియ అదుపుతప్పి మలబద్ధకానికి దారితీస్తుంది. కాబట్టి.. బెల్లం మోతాదు మించి తినకుండా. శరీరానికి ఎంత మేరకు అవసరమో అంతే తినండి.

దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఎసిబి సోదాలు

రికార్డులు, లావాదేవీలపై అధికారుల తనిఖీలు

మేడ్చల్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలోని దుండిగల్‌లోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. పరిపాలనా రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, హాజరు రిజిస్టర్లు, పెండింగ్ దరఖాస్తుల వ్యవహారంపై విచారణ చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం పనితీరుపై ఆడిట్, టెక్నికల్ విభాగంతో సహా సంబంధిత విభాగాలు సహాయం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో మున్సిపల్ కార్యాలయంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లపై లంచాల ఆరోపణలు వెల్లువెత్తాయి. టౌన్ ఎ÷-లానింగ్ సూపర్‌వైజర్ లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. వాట్సాప్ చాట్‌లో ఈ వ్యవహారం బయటపడింది. సూపర్‌వైజర్ భర్త కంపెనీకి అనధికారికంగా నిధులు మళ్లించినట్లు గుర్తించారు. సోదాలు జరిగే సమయంలో ఒక అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఐదుగురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది గైర్హాజరైనట్లు తెలిపారు. ÷ూఈం÷ూ ద్వారా పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను తారుమారు చేసినట్లు గుర్తించారు. 49 భవనాల నిర్మాణాలకు కావాల్సిన అనుమతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 21 రోజుల పరిమితికి మించి 12 ఉన్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. అలాగే, 32 అనధికార నిర్మాణ కేసుల్లో 28 కేసుల్లో రెండవ నోటీసులు జారీ చేయకపోవడం, ఉ?5 అనధికార భవనాలకు ఉ?3 అనుమతిని అక్రమంగా మంజూరు చేసినట్లు గుర్తించారు. అధికారులపై వచ్చిన ఆరోపణలతో వారి ఖాతాల బ్యాంక్ స్టేట్‌మెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలించనున్నారు. ఈ సోదాల్లో కార్యాలయ రికార్డులు, రిజిస్టర్లు,÷ల్ నోట్స్, డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై అవసరమైన చర్యలకు సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు నివేదిక ఇవ్వనున్నారు.

బాలిక అదృశ్యంలో ఘోరం

అత్యాచారానికి గురైన బాలిక

గంజాయి సేవించి ముగ్గురు గ్యాంగ్ రేప్

హైదరాబాద్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో అదృశ్యమైన మైనర్ బాలిక కేసు సంచలన మలుపు తిరిగింది. మూడు రోజుల క్రితం పుప్పాలగూడా పాషా కాలనీలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తమ కూతురు కనిపించడం లేదంటూ వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో బాలిక అదృశ్యం వెనుక దారుణ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. సోహెల్ అనే యువకుడు బాలికను నమ్మించి తనతో పాటు బయటకు తీసుకెళ్లాడు. అనంతరం ఘట్‌కేసర్ సమీపంలోని రాంపూర్ ప్రాంతానికి తీసుకెళ్లి, తన స్నేహితులు అర్బాజ్, ఇమ్రాన్‌తో కలిసి బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితులు గంజాయి సేవించిన అనంతరం బాలికపై ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బాలికను మోసం చేసి తీసుకెళ్లి, పథకం ప్రకారం ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

హెరిటేజ్‌ను బద్నాం చేయడమే జగన్ పని

పదేపదే అబద్ధాలు చెప్పడం జగన్‌కు అలవాటు... జగన్‌కున్న రోగాన్ని గూగుల్ కూడా చెప్పలేకపోతోంది

మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత విమర్శలు

అమరావతి,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): హెరిటేజ్ క్లీన్ చిట్‌లో ఉన్న సంస్థ అని, ఆ సంస్థలో ఏదో జరిగిపోతోందని ప్రజలను జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చెప్పిన అబద్ధాన్ని పదే పదే మూడు గంటలపాటు చెప్పినందుకు జగన్‌కు గిన్నిస్ రికార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థపై బురద చల్లడమే పనిగా కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని అన్నారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ సంస్థ కొన్ని ఉత్పత్తులు కొనుగోలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకు నెయ్యి సరఫరా చేయలేదని స్పష్టం చేశారు.జగన్‌తో సహవాసం చేసే సరికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు నెయ్యికి, చీజ్‌కు తేడా తెలియకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ' హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవమని ఆయనకూ తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలు బయటపెడుతున్నాం. 3 గంటల ప్రెస్‌మీట్ పెట్టి కల్తీ జరిగిందని చెప్పిన వ్యక్తి.. బాబాయ్ హత్యపై ఎందుకు నోరెత్తలేదు. నెయ్యి కల్తీపై చర్చకు సిద్ధమని ఎందుకు చెప్పలేకపోతున్నారు. ఈ వ్యవహారంపై మాట్లాడలేకే.. సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తీసుకొచ్చారు. వీక్షకుల దృష్టిని ఆకర్షించేందుకే జగన్ మాట్లాడుతారు తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలూ ఉండవని, ఆయన చెప్పేది వాస్తవం కాదని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న రోగం ఏంటో గూగుల్ కూడా చెప్పలేకపోతోందని హోంమంత్రి అనిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైఎస్ జగన్ ఒరిజినల్ హ్యాబిట్యుయల్ క్రిమినల్ అని అన్నారు. చెప్పిన అబద్ధాన్ని పదే పదే 3 గంటలు ప్రెస్ మీట్‌లో చెప్పినందుకు గిన్నిస్ రికార్డు కూడా ఇవ్వొచ్చంటూ ఎద్దేవా చేశారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకూ నెయ్యి సరఫరా చేయలేదు. జగన్‌తో సావాసం చేసేసరికి బొత్సకు.. నెయ్యికి, చీజ్‌కు తేడా తెలీకుండా పోయింది. హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవాలని బొత్సకు తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలూ బయటపెడుతున్నాం అన్నారు. కల్తీపై చర్చకు సిద్ధమని జగన్ ఎందుకు చెప్పలేకపోతున్నాడు. లడ్డూ కల్తీపై మాట్లాడలేకే సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెచ్చాడు. కల్తీ లడ్డూ పైనా.. హెరిటేజ్ నిరాధార ఆరోపణలపైనా అసెంబ్లీలో చర్చించటానికి మేం సిద్ధం. వైసీపీ తాలూకు చైర్మన్ కౌన్సిల్‌లో ఉండి, చర్చకు అవకాశం ఇవ్వట్లేదని జగన్ అనటం హాస్యాస్పదం. వ్యూవర్‌షిప్ అటెన్షన్ కోసం జగన్ మాట్లాడతారే తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలు ఉండవు. చెప్పేది వాస్తవం కాదు' అని అన్నారు.

రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ

హైదరాబాద్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపు నిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి.

ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

జర్నలిస్టు సమస్యలపై ఎస్పీ కి వినతి..

ఆదిలాబాద్ ఫిబ్రవరి 20 (నేటి మన దేశమ్ ప్రతినిధి. జర్నలిస్టులపై పోలీస్ కేసులు.. సమాచార శాఖ ద్వారా ఇటీవల నోటీసులు జారీ అంశంపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను టీయూడబ్ల్యూజేనేతలు కలిసి వివరించడం జరిగింది. ఏమైనా ఫిర్యాదులు వచ్చినా,పోలీస్ కేసులు నమోదు చేసేముందు తమకు సమాచారం ఇవ్వాలని, సమగ్ర విచారణ జరిపిన తర్వాతే జర్నలిస్టుల ప్రమేయం ఉంటేనే కేసులు నమోదు చేయాలని వివరించడం జరిగింది.జిల్లాలో నీ పోలీస్ కేసులు నమోదైన కుటుంబాల్లో అభద్రత భావం నెలకొన్న విషయాన్ని యూనియన్ నేతలు గుర్తు చేయడం జరిగింది.విధి నిర్వహణలో భాగంగా గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో ఫోటో,వీడియో కవరేజ్ చేసిన సతీష్, శ్రీనివాస్ లపై నమోదైన కేసులు వెంటనే ఎత్తివేసేందుకు ఎస్పీ హామీ ఇచ్చారు.మిగతా జర్నలిస్టుల కేసుల విషయంలో పునరా లోచించాలని జర్నలిస్టు యూనియన్ తరపున విన్నవించగా,ఎస్పీ సానుకూలంగా స్పందించారు.ఎస్పీ ని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఎ -143) జిల్లా అధ్యక్షులు బేత రమేష్ ,ప్రధాన కార్యదర్శి ఎల్ రాజు,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏ శ్రీనివాస్, యూనియన్ నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కా కాశా ముస్లింలకు ఆర్థిక సహాయ పథకం అమలు

- మైనారిటీస్ సంక్షేమ జిల్లా అధికారి ఎంఏ భారతీ

ర్జన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 20: నేటి మన దేశమ్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఎఫ్సీ) ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ పథకం క్రింద ముఖ్యమైన పథకం 2025--26 ఆర్థిక సంవత్సరానికి అమలులోకి వచ్చిందనీ మైనారిటీస్ సంక్షేమ జిల్లా అధికారి ఎంఏ భారతీ పేర్కొన్నారు.ఈ పథకం కిందతుర్కా కాశా ముస్లిం వర్గానికి టూల్‌కిట్లు, జనరేటర్లు, రాళ్లు కత్తిరించే వృత్తిలో నిమగ్నమైన అర్హులైన తుర్కా కాశా ముస్లిం వర్గానికి చెందిన లబ్ధిదారుల పునరావాసం, జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా ఈ పథకం అమలు చేయబడుతుందనీ, ప్రతి లబ్ధిదారుడికి రూ.60,000 చొప్పున, రూ.10,000 విలువైన టూల్‌కిట్, రూ.50,000/- విలువైన జనరేటర్ ను 100 శాతం సబ్సిడీతో ఒకేసారి అందించబడుతుందనీ తెలిపారు.ఈ పథకం కోసం తుర్కా కాశా ముస్లిం కమ్యూనిటీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు /రేషన్ కార్డు, వయస్సు 21-55 సంవత్సరాల మధ్య ఉండాలి. గత 5 సంవత్సరాలలో టీజీఎంఎఫ్సీ ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం పొందకుండా ఉండాలన్నారు. 20-02-2026 నుండి 01-03-2026 వరకు దరఖాస్తు గడువు అందుబాటులో ఉందనీ, వివరాలకు 9949910328 సప్రదించాలన్నారు.

కలలు ఫలించినప్పుడే ఏ వ్యక్తైన సంతోషం:మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావ్

-టైలరింగ్ లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ పంపిణీ

సిద్ధ్దిపేట, ఫిబ్రవరి 20 నేటి మన దేశమ్ ప్రతినిధి : సిద్దిపేట యూనియన్ బ్యాంక్ ట్రైనింగ్ సెంటర్ లో కాస్మోటలాజీ ట్రైనింగ్ సెంటర్, టైలరింగ్ లో శిక్షణ పొందిన వారికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు కలలు ఫలించినప్పుడు ఏ వ్యక్తి అయినా సంతోషంగా ఉంటాడని తాను నేడు ఆ సంతోషాన్ని పొందుతున్నానన్నారు.సిద్దిపేట లోఎస్బిఐ యూనియన్ బ్యాంక్ గ్రామీణ బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేశానన్నారు.ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్న యువత కోసం కేంద్రాలను ఆర్ఎస్ ఈ, న్యాక్, సెట్విన్ లాంటి సంస్థలను తీసుకువచ్చి యువకులకు ఉపాధి అవకాశాల కోసం శిక్షణ ఇప్పిస్తున్నానన్నారు. ఆధునిక టెక్నాలజీని ఒడిసి పట్టుకునేందుకు, వారిలో ప్రావీణ్యతను పెంచుకునేందుకు సిద్దిపేటలో ఐటీ హబ్ ప్రాంగణంలో టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిద్దిపేటలో రూ 200 కోట్లతో ఐటి టవర్ లో నిర్మించన్న తెలిపారు. నేడు ఐటి టవర్లో 400 మంది ఉద్యోగాలు చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. డిగ్రీ కళాశాల నురు ఎం సి హెచ్ ఆర్ డి వారి సహకారంతో ఐటీ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. స్వయం ఉపాధి శిక్షణ పొందినవారు ఇక్కడితో ఆగకుండా ఆర్థిక స్వావ లంబన సాధించి నూతన ఎంటర్ప్రెన్యూర్ గా ఎదగాలన్నారు.సిద్దిపేటలో ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఈటిఐ సంస్థ దేశంలోనే ఆదర్శ సంస్థగా నిలిచిందన్నారు. ఇక్కడికి కర్ణాటక వంటి రాష్ట్రాల వారు వచ్చి అధ్యయనం చేసే స్థాయికి సంస్థ ఎరిగిందన్నారు. కస్టమర్ తో మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఏర్పాటు చేసుకొని, ముందుకు సాగాలన్నారు. కస్టమర్లే బ్రాండ్ అంబాసిడర్లని వారి ద్వారానే వ్యాపారాన్ని దినదినాభివృద్ధి సాధించాలన్నారు. సిద్దిపేటలో బ్యూటీ వెల్నెస్ కాస్మోటిక్ కోర్సును ఏర్పాటు శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు, యూనియన్ బ్యాంక్ అధికారులున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

వేములవాడ, ఫిబ్రవరి 20: నేటి మన దేశమ్ ప్రతినిధి వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామ బస్టాండ్ వద్ద 50-55 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి మృతి చెందాడు. గత 3 రోజుల నుండి ఈ వ్యక్తి మర్రిపల్లి బస్టాండ్ వద్ద వుంటూ చెత్త కాగితాలు ఏరుకుంటూ మెడలో రుద్రాక్ష, ఇతర మాలలు ధరించి, మతిస్థిమితం లేకుండా ఉండేవాడని తెలిపారు. ఈ క్రమంలో బస్టాండ్ వద్ద మూర్ఛ వచ్చి పడి వెంటనే చనిపోయాడని పేర్కొన్నారు. ఇట్టి మృతదేహాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రిలో భద్రపరచారు. మృతుడికి సంబంధించి ఎవరైనా కుటుంబసభ్యులు ఉంటేవేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ 8712656417సంప్రదించాలనిపోలీసులు తెలిపారు.

పార్కిన్సన్ లక్షణాలను మందుల ద్వారా తగ్గించొచ్చు

మందులు పనిచేయని రోగులకు దీర్ఘకాలిక ఉపశమనం

న్యూరాలజి డాక్టర్ రాజేష్ అలుగు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (నేటి మన దేశమ్) పార్కిన్సన్ వ్యాధి చికిత్సలో డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) ఒక కీలకమైన వైద్య పురోగతిగా నిలుస్తోందని న్యూరాలజీ నిపుణులు వెల్లడించారు. ప్రారంభ దశల్లో పార్కిన్సన్ లక్షణాలను మందుల ద్వారా నియంత్రించవచ్చని, అయితే వ్యాధి ముందుకు సాగిన కొద్దీ మందుల ప్రభావం తగ్గిపోతుందని వారు తెలిపారు. అలాంటి సందర్భాల్లో డీబీఎస్ చికిత్స రోగులకు సమర్థవంతమైన మరియు దీర్ఘకాలిక ఉపశమనాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.డీబీఎస్ చికిత్సలో మెదడులోని నిర్దిష్ట భాగాల్లో సూక్ష్మ ఎలక్ట్రోడ్లను అమర్చడం జరుగుతుంది. వీటిని ఛాతీ భాగంలో అమర్చే చిన్న పరికరంతో అనుసంధానించి, నియంత్రిత విద్యుత్ సంకేతాలను మెదడుకు పంపిస్తారు. ఈ ప్రక్రియ ద్వారా చేతుల కంపనం, శరీర గట్టిపడటం, నడకలో అస్థిరత వంటి పార్కిన్సన్‌కు సంబంధించిన ప్రధాన లక్షణాలు గణనీయంగా తగ్గుతాయని వైద్యులు వివరించారు.ఈ చికిత్స ప్రత్యేకత ఏమిటంటే, ఇది పూర్తిగా సర్దుబాటు చేయగలిగిన విధానం కావడం. రోగి పరిస్థితిని బట్టి విద్యుత్ సంకేతాల తీవ్రతను మార్చుకోవచ్చని, తద్వారా వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా చికిత్సను కొనసాగించవచ్చని నిపుణులు తెలిపారు. డీబీఎస్ వల్ల అనేక మంది రోగులు సాధారణ జీవనశైలికి దగ్గరగా తిరిగి రావడం సాధ్యమవుతోందని చెప్పారు.ఇటీవలి కాలంలో మెగ్నెటిక్ రెసోనెన్స్ గైడెడ్ ఫోకస్డ్ అల్ట్రాసౌండ్ (ఎంఆర్‌జీఎఫ్‌యూఎస్) వంటి ఆధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చినప్పటికీ, డీబీఎస్‌కు సంబంధించి దీర్ఘకాలిక భద్రత, స్థిరమైన ప్రభావం ఉన్నట్లు పలు అంతర్జాతీయ అధ్యయనాలు నిరూపించాయని వైద్యులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా న్యూరాలజీ విభాగానికి చెందిన డాక్టర్ రాజేష్ అలుగు మాట్లాడుతూ, "డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగితే, పార్కిన్సన్‌తో బాధపడుతున్న అనేక మంది రోగులు మెరుగైన జీవన ప్రమాణాన్ని పొందే అవకాశం ఉంటుంది" అని అన్నారు. మందులు పనిచేయని పరిస్థితుల్లో డీబీఎస్‌పై వైద్యుల సలహా తీసుకోవడం ఎంతో అవసరమని ఆయన సూచించారు.

వేములవాడ రూరల్ మండల పరిధిలో గల ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.

వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం

చిరుత అడుగులను గుర్తిస్తున్న ఫారెస్ట్ అధికారులు .

వేములవాడ మున్సిపల్ పరిధిలోని హన్మక్కపల్లి లో చిరుత సంచారం.

చిరుత అడుగులు గుర్తిస్తున్న ఫారెస్ట్ అధికారులు

వేములవాడ, ఫిబ్రవరి20: నేటి మన దేశమ్ ప్రతినిధి వేములవాడ రూరల్ మండల పరిధిలో గల హన్మక్కపల్లి గ్రామానికి చెందిన రోమాల భూమయ్య అనే రైతుకి చెందిన పొలం దగ్గర కట్టేసిన ఆవు దూడ పై చిరుత దాడి చేసి చంపినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. వేములవాడ పట్టణ శివారులోని హన్మక్కపల్లి వరకు చిరుత సంచారం వుంది కాబట్టి వేములవాడ రూరల్ పరిధిలో గల గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు పొలం వద్దకు వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్లకుండా ఉండాలి అని,పొలం వద్ద పశువులను రాత్రి పూట ఉండకుండా ఇంటి వద్ద కట్టేసుకోవాలి అని, రాత్రి పూట పొలం వద్దకు వెళ్లకుండా ఉండాలి అని, చిరుత సంచారం గుర్తిస్తే సమాచారం ఇవ్వాలి అని తెలిపారు.

వేములవాడ మున్సిపల్ పరిధిలోని హన్మక్కపల్లి లో చిరుత సంచారం.

చిరుత అడుగులు గుర్తిస్తున్న ఫారెస్ట్ అధికారులు

వేములవాడ, ఫిబ్రవరి20: నేటి మన దేశమ్ ప్రతినిధి వేములవాడ అర్బన్ మండల పరిధిలో గల హన్మక్కపల్లి గ్రామానికి చెందిన రోమాల భూమయ్య అనే రైతుకి చెందిన పొలం దగ్గర కట్టేసిన ఆవు దూడ పై చిరుత దాడి చేసి చంపినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. వేములవాడ పట్టణ శివారులోని హన్మక్కపల్లి వరకు చిరుత సంచారం వుంది కాబట్టి వేములవాడ రూరల్ పరిధిలో గల గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు పొలం వద్దకు వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్లకుండా ఉండాలి అని,పొలం వద్ద పశువులను రాత్రి పూట ఉండకుండా ఇంటి వద్ద కట్టేసుకోవాలి అని, రాత్రి పూట పొలం వద్దకు వెళ్లకుండా ఉండాలి అని, చిరుత సంచారం గుర్తిస్తే సమాచారం ఇవ్వాలి అని తెలిపారు.

ఎండి రహీం బాబా ను సన్మానించిన బి.ఎస్.పి నాయకులు

మందమర్రి ఫిబ్రవరి 20: (నేటి మనదేశమ్): బహుజన్ సమాజ్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్ అధ్యక్షతన మందమర్రి మండల అధ్యక్షులు రహీం బాబా. మందమర్రి పట్టణ జామ మసీద్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇన్చార్జిలు దాగం శ్రీనివాస్ మరియు నాగుల కిరణ్ బాబు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మరియు మంచిర్యాల జిల్లా నాయకులు మాతిన్ ఖాన్,ఆయిల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకకు హాజరైన చెల్మెడ



వేములవాడ, ఫిబ్రవరి 20: నేటి మన దేశమ్ ప్రతినిధి వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రహదారుల గల శ్రీనివాస కళ్యాణ మండపంలో కొండ నరసయ్య గారి మనవడి మొదటి పుట్టినరోజు వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. వారి వెంట సీనియర్ నాయకులు పోలాస నరేందర్, మారం కుమార్, కొండ దేవయ్య, కొండ కనుకయ్య, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, దేవరాజు, స్రవంతి తదితరులు ఉన్నారు.

సంగారెడ్డి మున్సిపల్ అభివృద్ధికి.. అండగా ఉంటా

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి కలెక్టర్ ను కలిసిన నూతన పాలకవర్గ సభ్యులు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (నేటి మన దేశమ్) ఇటీవల నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఈరోజు శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఆమెను కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లకు ఆమె అభినందనలు తెలియజేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల ఇచ్చిన మాట మేరకు సంగారెడ్డి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు మేం కట్టుబడి ఉన్నామని వారు కలెక్టర్ కు వివరించారు. టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల సూచనల మేరకు సంగారెడ్డి మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని వారు కలెక్టరుకు వివరించారు. మెరుగైన పారిశుద్ధం, ఇంటింటికి స్వచమైన తాగునీరు, ప్రతి గల్లీలో సిసి రోడ్లు, ఇలా అన్ని సదుపాయాలు కల్పిస్తామని వాళ్ళు వివరించారు. సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గంలో యువతీ యువకులు ఎక్కువగా ఉన్నారని, ఇది మున్సిపాలిటీకి చాలా ప్రయోజనం చేకూర్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని పాలకవర్గానికి ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ షఫీ హఫిజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగుల రవి, కూన సంతోశ్, కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి, రవి నాయక్, గుర్రం ఝాన్సీ, మోతే శ్యామ్, వీణ తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ స్కూళ్లలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

ర్జన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 20: నేటి మన దేశమ్ ప్రతినిధి జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక అయిన స్కూళ్లలో మొదలు పెట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.పీఎంశ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక అయ్యాయని, వాటిలో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీలు, వర్షం నీరు ఇంకుడు గుంతలు ఇతర నిర్మాణాలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పీఎంశ్రీ కింద ఎంపికైన విద్యాలయాల్లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో పనులను జిల్లా విద్యాధికారి పరిశీలించాలని ఆదేశించారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు.సమీక్షలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణ రావు, ఏఈలు నాగరాజు, అశోక్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

దురంధర్ హీరోకి విచిత్రమైన పరిస్థితి

బాలీవుడ్ అతి పెద్ద బ్లాక్ బస్టర్ సాధించిన హీరో రణ్వీర్ సింగ్ విచిత్రమైన పరిస్థితిలో ఉన్నాడు. దురంధర్ 2 తర్వాత ఏం సినిమా చేస్తాడనే దాని మీద ఇప్పటికీ క్లారిటీ లేదు. డాన్ 3 వార్తలు ఏడాది కాలంగా చక్కర్లు కొడుతున్నాయి కానీ నిజంగా తెరకెక్కుతుందా లేదానే అనుమానాలు ఇంకా వీడలేదు. బడ్జెట్ ఇష్యూస్ వల్లే ఆపేశారని, కానీ ఇప్పుడు రణ్వీర్ మార్కెట్ పెరిగింది కాబట్టి తిరిగి పట్టాలు ఎక్కొచ్చని అంటున్నారు. కానీ అది జరిగేలా లేదు. దీనికన్నా ముందు శక్తిమాన్ సిరీస్ ని ఒక ప్యాన్ ఇండియా మూవీగా తీయాలనే ప్లాన్ ప్రాథమిక దశలోనే ఆగిపోయిందట. వర్కౌట్ కాదని భావించి పక్కన పెట్టారని అంటున్నారు. ప్రశాంత్ వర్మతో ప్లాన్ చేసుకున్న బ్రహ్మరాక్షస్ కూడా అంతా ఓకే అనుకున్నాక సెట్స్ కు వెళ్లకుండా ఆగిపోయింది. గేమ్ ఛేంజర్ కన్నా ముందు దర్శకుడు శంకర్ అపరిచితుడు హిందీ రీమేక్ ని రణ్వీర్ తో తీయాలని పెన్ స్టూడియోస్ తో ఒప్పందం చేసుకున్నారు. తీరా చూస్తే చరణ్ మూవీ ఫలితం లెక్కలను మార్చేసింది. పైగా అంత పాత సినిమాను ఇప్పుడు తీయడం లాభసాటి కాదని పక్కన పెట్టారు. ఇప్పుడు రణ్వీర్ సింగ్ చేతిలో ప్రళయ్ అనే మూవీ ఉంది. ముంబై బ్యాక్ డ్రాప్ లో జాంబీల నేపథ్యంలో సరికొత్తగా ఉంటుందని అంటున్నారు. జై మెహతా దర్శకత్వంలో భారీ స్కేల్ లో తెరకెక్కిస్తారని ఇన్ సైడ్ టాక్ దురంధర్ అంత పెద్ద విజయం సాధిస్తుందని ఊహించని రణ్వీర్ సింగ్ ఇప్పుడేం చేయాలనే దాని మీద తర్జన భర్జన పడుతున్నాడట. మొన్నటిదాకా ఫ్లాపులతో మార్కెట్ రిస్క్ లో పడితే ఇప్పుడు ఒక్కసారిగా డిమాండ్ పెరిగిపోవడం చూసి మాములు ఆనందంగా లేదు. దురంధర్ 2 కూడా విజయవంతమైతే పుష్ప., బాహుబలి, కెజిఎఫ్, కాంతార సరసన తన మూవీ నిలుస్తుంది. మూడో వేల కోట్ల వసూళ్లు కొల్లగొట్టిన ఫ్రాంచైజ్ హీరోగా అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు వస్తుంది. అందుకే దురంధర్ 2 రిజల్ట్ తర్వాతే కొత్త ప్రాజెక్టుల గురించి నిర్ణయం తీసుకుంటాడని వినికిడి. డాన్ 3 ఉంటుందా లేదానేది అప్పుడే తేలొచ్చు.

ధనుష్‌ను ఆకాశానికెత్తేసిన మృణాల్

తమిళ స్టార్ హీరో ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మధ్య బంధం గురించి గత కొన్ని నెలలుగా ఎంత చర్చ జరిగిందో తెలిసిందే. ఈసారి వేలంటైన్స్ డేకి వీళ్లిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. కానీ ధనుష్‌తో ఎఫైర్ అంటూ వచ్చిన వార్తలన్నీ అబద్ధమని.. తమ పెళ్లి అని నమ్మిన వాళ్లందరూ వేలంటైన్స్ డేకి ఫూల్స్ డే చూస్తారని ఒక ఇంటర్వ్యూలో కామెంట్ చేసింది మృణాల్. ఐతే ధనుష్‌తో రిలేషన్‌షిప్ ఏమీ లేదని తేల్చేసింది కానీ.. అతడి మీద ఒక ఇంటర్వ్యూలో ప్రశంసల జల్లు కురిపించింది మృణాల్. తాను ధనుష్‌కు చాలా పెద్ద ఫ్యాన్ అని ఆమె వెల్లడించింది. తన పెర్ఫామెన్స్ లు చూసి ఫిదా అయిపోయానని ఆమె పేర్కొంది. "ధనుష్ నటనలో ఒక ఇన్‌స్టిట్యూషన్ లాంటి వ్యక్తి. ఆయన కేవలం గొప్ప నటుడే కాదు.. మంచి సింగర్, సూపర్ డ్యాన్సర్, ఇంకా పాటలు కూడా రాయగలరు. అన్నింటికీ మించి డైరెక్టర్ కూడా. ఆయన చేయనిది ఏముంది? రాయన్, రాన్‌జానా, కెప్టెన్ మిల్లర్ లాంటి సినిమాలు చూసి ఆయనకు నేను పెద్ద ఫ్యాన్ అయిపోయా. అసురన్ సినిమాను ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. ధనుష్ సార్‌తో కలిసి సినిమాలో నటించేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ధనుష్ సార్ ముంబయిలో 'తేరే ఇష్క్ మే' సినిమాలో నటిస్తున్నపుడు.. నేనే నా సినిమా 'సన్నాఫ్ సర్దార్-2' ప్రిమియర్‌కు ఆహ్వానించా. ఆయన వస్తారో లేదో అనుకున్నా. రావడంతో చాలా సంతోషించా. ఆయన నాకు మంచి ఫ్రెండ్" అని మృణాల్ పేర్కొంది. ఐతే ధనుష్‌కు తనకు మధ్య ఏమీ లేదని చెబుతున్నా.. ఇప్పటిదాకా కలిసి నటించని ఈ ఇద్దరూ ఇంత క్లోజ్ ఎలా అయ్యారన్నదే చాలామందికి సందేహం. మృణాల్ ఠాకూర్ ఈ ప్రశ్నకు మాత్రం సమాధానం ఇవ్వలేదు.

తారక్, ప్రభాస్ ఇద్దరూ పునుగుల పిచ్చోళ్లే

టాలీవుడ్లో భోజన ప్రియులుగా కొందరు హీరోలకు పేరుంది. అందులో జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్‌ల పేర్లు ముందు వరుసలో ఉంటాయి. తనకు బిరియాని అంటే ఎంత ప్రేమో చాలా సందర్భాల్లో చెప్పాడు తారక్. అలాగే అతడికి చాలా ఇష్టమైన చిరు తిళ్లలో పునుగులు కూడా ఒకటి. వాటిని ఎంత ఇష్టంగా తింటానో తారక్ బయట పెట్టాడు. ఇక తాను బాగా తినడమే కాక.. అందరికీ మంచి ఫుడ్ పెడతాడని పేరున్న ప్రభాస్ సైతం పునుగులను చాలా ఇష్టపడతాడట. సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన 'కపుల్ ఫ్రెండ్లీ'ని ప్రమోట్ చేయడం కోసం ఆ టీంతో కలిసి ఒక చిట్ చాట్ వీడియో చేసిన ప్రభాస్.. అందులో తన పునుగుల ప్రేమ గురించి వెల్లడించాడు ప్రభాస్. ప్రతి ఊరూ ఒక స్పెషల్ ఫుడ్‌కు ఫేమస్ అయి ఉంటుందని.. అలా విజయవాడ పునుగులకు ఫేమస్ అని ప్రభాస్ అన్నాడు. తనకు చిన్నతనం నుంచి విజయవాడలో పునుగులు చాలా ఇష్టమని అతను వెల్లడించాడు. తన క్లోజ్ ఫ్రెండ్ అయిన యువి క్రియేషన్స్ అధినేత ప్రమోద్‌తో కలిసి తాను పునుగులను భలేగా ఎంజాయ్ చేసేవాడినని చెప్పాడు. ప్రమోద్ తండ్రి సాయంత్రాల్లో తనను, ప్రమోద్‌ను తన వెస్పా స్కూటర్ మీద కూర్చోబెట్టి తీసుకెళ్లి ఆ పునుగులు తినిపించేవాడని ప్రభాస్ చెప్పాడు. పునుగులు చాలా చోట్ల ఉండొచ్చని.. కానీ విజయవాడలో చిన్న చిన్నగా చేస్తారని.. ప్లేట్లో వాటి మీద చట్నీ వేసి ఇస్తారని.. ఆ టేస్టే వేరని ప్రభాస్ అన్నాడు. ఇలా చెబుతూ చెబుతూ.. ఇప్పుడు తనకు నోటిలో నీళ్లు ఊరిపోతున్నాయని.. పునుగులు తినాలని అనిపిస్తోందని ప్రభాస్ చెప్పడం విశేషం. హైదరాబాద్‌లో ఉన్నా సరే.. తనకు విజయవాడలో వెళ్లి పునుగులు తినాలనిపిస్తుందని.. షూటింగ్‌ల కోసం కార్లో వెళ్తూ ఉన్నపుడు అక్కడ ఆగి తినాలని అనుకుంటానని ప్రభాస్ చెప్పాడు. ఐతే చాలా వరకు తాను రాత్రిళ్లే ప్రయాణాలు చేస్తా కాబట్టి.. తాను విజయవాడకు వెళ్లే సమయానికి అక్కడ పునుగులు ఉండవని ప్రభాస్ ఒకింత బాధగా చెప్పుకుంది.



తలవంచి క్షమాపణలు చెప్పిన రాజమౌళి తండ్రి



లెజెండరీ రైటర్, దర్శక ధీరుడు రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్.. ఒక స్టేజ్ మీద తలవంచి క్షమాపణలు చెప్పడం చర్చనీయాంశమైంది. మగధీర, ఈగ, బాహుబలి, భజరంగి భాయిజాన్, ఆర్ఆర్ఆర్ లాంటి మెగా బ్లాక్‌బస్టర్ మూవీస్‌కు కథ అందించి దేశ సినీ చరిత్రలోనే అత్యంత గొప్ప రచయితల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్న విజయేంద్ర.. తాజాగా ఒక ఈవెంట్లో తన తాతలు, ముత్తాతలు చేసిన తప్పుల పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పారు. చాన్నాళ్ల నుంచి తనలో ఒక బాధ గూడుకట్టుకుని ఉందని.. దాని గురించి మాట్లాడదామని ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నానని.. ఇప్పుడు దాని గురించి మాట్లాడతానని విజయేంద్ర మొదలుపెట్టారు. తమది సంపన్న కుటుంబం అని వెల్లడించిన విజయేంద్ర ప్రసాద్.. తనతో పాటు జాన్ ఫ్రెడరిక్ సుందర్ రావు అనే దళిత కులానికి చెందిన కుర్రాడు కలిసి చదువుకున్నాడని.. బ్రిలియంట్ స్టూడెంట్ అయిన అతడికి తన తండ్రి ఆర్థిక సాయం చేశారని గుర్తు చేసుకున్నారు. ఐతే తన తాతలు, ముత్తాతలు మాత్రం వర్ణ వివక్షతో అనేక పాపాలు చేశారని ఆయనన్నారు. నోటితో చెప్పుకోలేని తప్పులు, పాపాలు వారి కాలంలో జరిగాయని.. వాటి విషయంలో తాను ఎంతో బాధ పడుతున్నానని విజయేంద్ర చెప్పారు. తాను ఆ పాపాల నుంచి దూరం జరగాలని అనుకోవట్లేదని.. వాటికి బాధ్యత వహించాలని అనుకుంటున్నానని.. ఎందుకంటే తన తాత ముత్తాతల ఆస్తులను తాను, తన కుటుంబ సభ్యులు అనుభవించారని ఆయన చెప్పారు. కాబట్టి ఆ పాపాలన్నింటికీ క్షమాపణ చెబుతున్నా అంటూ.. తలవంచి ఐదారుసార్లు క్షమాపణలు చెప్పారు విజయేంద్ర. ఈ సందర్భంగా గద్గద స్వరంతో మాట్లాడారు. ఉబికి వస్తున్న కన్నీళ్లను ఆపుకునే ప్రయత్నం చేశారు. ఆయన ఇంతగా ఎమోషనల్ అవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. విజయేంద్ర నుంచి ఊహించని ఈ చర్యతో సభికులందరూ ఆశ్చర్యపోతూ, ఆయన సంస్కారానికి చప్పట్లతో అభినందనలు తెలిపారు.

బిజినెస్ న్యూస్

ఏఐ వాడకపోతే.. ప్రమోషన్లు కట్: యాక్సెంచర్ వార్నింగ్

కృత్రిమమేధతో కంపెనీల్లో పని సంస్కృతి మారుతోంది. తమ సిబ్బంది ఏఐను అందిపుచ్చుకొని, మెరుగైన పనితీరు చూపించాలని సంస్థలు కోరుకుంటున్నాయి. తాజాగా యాక్సెంచర్ చేసిన వార్నింగ్ ఆ తరహాలోనిదే. సీనియర్ ఉద్యోగులు ఏఐ టూల్స్‌ను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఈ టెక్ సంస్థ సూచించింది. వాటి వినియోగం ఆధారంగానే లీడర్‌షిప్ రోల్స్ అందుకుంటారని, లేకపోతే ప్రమోషన్లు ఉండవని సంకేతాలు ఇచ్చింది. ఈ మేరకు సీనియర్ మేనేజర్లు, అసోసియేట్ డైరెక్టర్లకు కంపెనీ మెయిల్ చేసిందని మీడియా కథనాలు వెల్లడించాయి. కొంతకాలంగా యాక్సెంచర్ కృత్రిమ మేధ పై ప్రధానంగా దృష్టి సారించింది. ఏఐతో రీస్కిల్ చేయడం సాధ్యంకాని ఉద్యోగాలను తొలగించింది. 11వేల మందికి లేఆఫ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. ఇదిలా ఉంటే.. కంపెనీ ఏఐ ప్రణాళికలకు సిద్ధంగా లేనివారు.. స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయొచ్చని గూగుల్ ఇప్పటికే తన ఉద్యోగులకు సూచించిన సంగతి తెలిసిందే. వారికి స్వచ్ఛంద నిష్క్రమణ ప్యాకేజీని ఆఫర్ చేసింది. మరోవైపు.. ఈ స్వచ్ఛంద నిష్క్రమణ అనేది గూగుల్ కే పరిమితం కాలేదు. ఇతర టెక్ సంస్థలు అమెజాన్, మెటా, మైక్రోసాఫ్ట్ ఇలాంటి ప్యాకేజీలను ప్రవేశపెట్టాయి. ఏఐని అందిపుచ్చుకునే విషయంలో మైక్రోసాఫ్ట్ తన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు అల్టిమేటం ఇచ్చినట్లు కథనాలు వెలువడ్డాయి.

468 కిమీ రేంజ్ అందించే టాటా కొత్త కారు: ధర ఎంతంటే?

టాటా మోటార్స్ కొత్త పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్‌ను అధికారికంగా లాంచ్ చేసింది. దీని ప్రారంభ ధరలు రూ. 9.69 లక్షల (ఎక్స్-షోరూమ్, ముంబై) నుంచి ప్రారంభమవుతాయి. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్‌లో ఒకే ఎలక్ట్రిక్ మోటారుతో జత చేసిన 40 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఇది ఒక ఫుల్ ఛార్జితో 468 కిమీ రేంజ్ అందిస్తుందని ఏఆర్ఏఐ సర్టిఫైడ్ చేసింది. అయితే రియల్ వరల్డ్ రేంజ్ 355 కిమీ వరకు ఉంటుందని సమాచారం. ఈ కారు 65 కిలోవాట్ ఫాస్ట్ ఛార్జర్ ద్వారా 26 నిమిషాల్లో 20 శాతం నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేసుకోగలదు. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్ ఫీచర్స్ విషయానికి వస్తే.. ఇందులో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ఇల్యూమినేటెడ్ ఛార్జింగ్ స్టేటస్ ఇండికేటర్, మూడు డ్రైవ్ మోడ్‌లు (ఎకో, సిటీ, స్పోర్ట్), డ్యూయల్ టోన్ డ్యాష్‌బోర్డ్, కొత్త విండో కంట్రోల్ బటన్లు, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వాయిస్ అసిస్టెడ్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే ఉ ఆండ్రాయిడ్ ఆటో మొదలైనవి ఉన్నాయి. డిజైన్ పరంగా, రిఫ్రెష్డ్ ఫాసియా, చుట్టూ బూడిద రంగు బాడీ క్లాడింగ్, కొత్త ఎల్ఈడీ టెయిల్ లైట్స్, వెనుక భాగంలో ఎల్ఈడీ లైట్ బార్ ఉన్నాయి. మిగిలిన డిజైన్ దాదాపు సాధారణ ఏవీ పంచ్ మాదిరిగానే ఉంటుంది.

లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నిన్నటి భారీ నష్టాల నుంచి బయటపడ్డాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడం గమనార్హం. ముఖ్యంగా పీఎస్‌యూ బ్యాంక్, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఉదయం 82,272.49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,498.14) నష్టాలతో ప్రారంభమైంది. ఆపై లాభాల్లోకి వచ్చిన సూచీ.. ఇంట్రాడేలో 83,132.08 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 316.57 పాయింట్ల లాభంతో 82,814.71 వద్ద ముగిసింది. నిఫ్టీ 116.90 పాయింట్ల లాభంతో 25,571.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.02గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, ఎల్అండ్‌టీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ లాభపడ్డాయి. క్వాలిటీవాల్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.11 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5025 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

అమెరికా వ్యూహాత్మక కూటమిలోకి భారత్.. 'ప్యాక్స్ సిలికా'లో చేరిక

దిల్లీలోని ఏఐ ఇంపాక్ట్ సమిట్ వేదికగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ కూటమి (ఇఖ్ఖ్ ఖ్ఖ్ఖ్

దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం...

నిర్మల్, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి లకు శాలువా కప్పి పూలమాలవేసి పూల బోకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌక్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహం వద్ద రేలింగ్ గ్రిల్స్ చమన్ గార్డెన్ అంబేద్కర్ స్మారక్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అంబేద్కర్ విగ్రహం చుట్టుప్రక్కల ఆటోలు తోపుడు బండ్లు వివిధ వాహనాలు అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ అపరిశుభ్రత ఏర్పడుతున్నది. ఈ యొక్క పార్కింగ్ ను ఎత్తివేసి ఏప్రిల్ నెల 14 జరగబోయే అంబేద్కర్ జయంతి కంటే ముందుగా ఈ యొక్క పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, సలహాదారులు బొడ్డు లక్ష్మణ్, ఎలుమల రాజేశ్వర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెలుమల ప్రభాకర్, దళిత సేన జిల్లా కన్వీనర్ గడ్డం శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సామెర్ల రాజన్న, జిల్లా అధ్యక్షులు డి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవత గంగాధర్, కోశాధికారి పులి రమేష్, రావుల గంగన్న , కొంతం వసంత్, అంబకంటి ముత్తన్న, అనంతరావు దుర్గే, డి లక్ష్మణ్, దేవదానం, ఎస్.కె మొయినుద్దీన్, లు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీల ప్రజలు ప్రాపర్టీ టాక్స్ బకాయిలు సత్వరమే చెల్లించాలి:

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ , ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి): మునిసిపాలిటీల ప్రజలందరూ తమ ప్రాపర్టీ టాక్స్ ను వెంటనే చెల్లించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, బైంసా మూడు మునిసిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్ బకాయిలు ఎక్కువగా పేరుకుపోయాయని ఆయన తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ బకాయిలు ఉన్న ప్రజలంతా విధిగా తమ పన్నులను చెల్లించాలని వివరించారు. ప్రాపర్టీ టాక్స్ వసూలు కొరకు మూడు మునిసిపాలిటీలలో సోమవారం నుంచి, నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రజలు పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు అందించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. పన్నుల చెల్లింపు ద్వారా, మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యపడుతుందని వివరించారు. కావున మూడు మునిసిపాలిటీల ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి తమ బకాయి పన్నులను చెల్లించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

భరోసా సెంటర్ నిర్వహణకు ఇన్‌చార్జ్ గా మహిళా ఎస్ఐ డి. శ్రావంతి

కామారెడ్డి,ఫిబ్రవరి 20.(నేటి మనదేశమ్ ప్రతినిధి)కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం భరోసా సెంటర్, కామారెడ్డి ఇన్‌చార్జ్ గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఎస్ఐ జి. జ్యోతి అనారోగ్య కారణాల వల్ల సెలవులో ఉన్న నేపథ్యంలో, కామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా ఎస్ఐ డి. శ్రావంతి ని భరోసా సెంటర్, కామారెడ్డి ఇన్‌చార్జ్ గా నియమించడం జరిగింది.మహిళా ఎస్ఐ డి. శ్రావంతి భరోసా సెంటర్ నిర్వహణను పర్యవేక్షిస్తూ, మహిళలు, పిల్లలు మరియు ఇతర బాధితులకు అందిస్తున్న సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.జిల్లాలో బాధితులకు న్యాయ సహాయం, వైద్య సేవలు, మానసిక పరామర్శ మరియు అవసరమైన సహాయాన్ని సమగ్రంగా అందించడం భరోసా సెంటర్ ప్రధాన లక్ష్యమని, ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉన్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలు కే

జగిత్యాల ఫిబ్రవరి 20(నేటి మన దేశమ్ ప్రతినిధి): వృద్ధ తల్లి దండ్రులను నిరా దరిస్తున్న కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లా లోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్లలోని వివిధ మండలాలకు చెందిన వృద్ధులు చేసిన ఫిర్యాదులపై వారి కొడుకులను పిలిపించి వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు, నిరాధరణకు గురిచేస్తే సంబందించిన ఆర్డీవోలు 6మాసాల జైలు శిక్ష తో పాటు, తల్లి దండ్రుల నుంచి తీసుకున్న ఆస్తులను తిరిగి ఆ తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడి చేయించడం జరుగుతుందని ఆ కొడుకులను హెచ్చరించారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల లో కొందరికి పడ్డ శిక్ష లను వివరించారు. అనంతరం వారు స్టాంప్ పేపర్ పై ఒప్పంద పత్రాలు రాసిచ్చి తల్లి దండ్రులను వెంట తీసుకెళ్లారు. ఈ కౌన్సిలింగ్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, పి. అశోక్ రావు, వి. ప్రకాష్ రావు, ఎం. డి. యా కూబ్, కరుణ లు పాల్గొన్నారు.

అమీర్‌పేట్ అగ్నిప్రమాద స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్,

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 20 (నేటి మన దేశమ్ ప్రతినిధి)అమీర్పేటలో భారీ అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సనత్నగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కోట నీలిమ. ప్రమాదానికి గల సంఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం అమీర్పేటలోని మైత్రివనంలో నీలగిరి బ్లాక్ మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. నీలగిరి బ్లాక్ లో దట్టమైన మంటలు పొగ అలుముకుంది అనే సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. భవనం నాలుగో అంతస్తులోని ఇనిస్టిట్యూట్లో విద్యార్థులు ఉండటంతో వారిని సురక్షితంగా రక్షించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం గాయాలు జరగకపోవడం పట్ల ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన అన్ని జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

భవిష్యత్ లో వరుణ్ కి అండగా ఉంటా

- 6 లక్షల వినికిడి యంత్రం అందజేసిన మెదక్ ఎంపీ

- కృతజ్ఞతలు తెలిపిన వరుణ్ తల్లితండ్రులు

సిద్దిపేట / దుబ్బాక, ఫిబ్రవరి 20, నేటి మనదేశమ్ భవిష్యత్ లో వరుణ్ కి ఏ అవసరం వచ్చిన తాను అండగా ఉంటానని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని 17 వార్డ్ కి చెందిన పల్లం రమేష్ కుమారుడు వరుణ్ వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. 6 తరగతి చదువుతున్న విద్యార్థివరుణ్ బాగా చదువుకుంటున్నాడని అతడు ఎదుర్కొంటున్నా సమస్య ను మెదక్ ఎంపీ దృష్టికి గతంలో వారి తల్లితండ్రులు, బీజేపీ పార్టీ నాయకులతో కలిసి తీసుకెళ్లారు. ఆ విద్యార్థి ఎదుర్కొంటున్నా సమస్య పరిష్కారానికి మానవత్వంతో చలించి, దేశంలోనే అత్యాధునిక టెక్నాలజీ కలిగిన సుమారు రూ. 6 లక్షల విలువైన వినికిడి యంత్రపరికరాన్ని ఎంపీ తన స్వగ్రామంలో వారికీ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థి వరుణ్ కి భవిష్యత్ లో ఏ అవసరమున్న తాను ఉన్నానని వారి తల్లితండ్రులకు భరోసా కల్పించారు. దేశంలోనే అత్యాధునిక టెక్నాలజీ కలిగిన వినికిడి యంత్రం అందజేయడం పట్ల ఆ విద్యార్థి తల్లితండ్రులు మెదక్ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాలభివృద్ధి చెందాలన్నదే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం

- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలభివృద్ధి

- గ్రామ పంచాయతీలు స్వశక్తి మీద నిలబడాలి

- ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా ఎంపీ స్వగ్రామానికి రూ.82 లక్షల నిధులు

- బొప్పాపూర్ గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతా

- మెదక్ ఎంపీ మాధవనెని రఘునందన్ రావు.

దుబ్బాక, ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ గ్రామపంచాయతీలు స్వశక్తి మీద నిలబడలనేదే మోడీ లక్ష్యమని ఆదిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.శుక్రవారం అక్బర్ పేట భూంపల్లి మండలం ఎంపీ స్వగ్రామమైన బొప్పాపూర్ లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనానికి రూ,20 లక్షలు,సెల్ఫెన్స్ భవనానికి రూ,10 లక్షలు, లైఫ్ స్ట్రక్ మీషన్ కోరకు భవనానికి రూ,10 లక్షలు,ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ కు రూ,10 లక్షలు, టాయిలెట్స్ నిర్మాణానికి రూ,2 లక్షలు, అలాగే ఐకెపి గోదాముల నిర్మాణానికి రూ,30 లక్షలు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ ద్వారా మొత్తం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ,82 లక్షలతో అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ గ్రామ వార్డు సభ్యులతో కలిసి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తన పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధుల ద్వారా బొప్పాపూర్ గ్రామానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో మెదక్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన అనంతరం రూ,82 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో ఒక్క గ్రామ పంచాయతీకి ఓకే దఫలో ఇలా పెద్ద మొత్తంలో రూ,82 లక్షలు మంజూరు చేయడం అనేది ఏ ముఖ్యమంత్రి హోదాకు తప్ప ఎవరికి వచ్చినయని అనుకోలేదు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పల్లెలు బాగుండాలని గ్రామపంచాయతీలో స్వశక్తితో మీద నిలబడాలని లక్ష్యం తోటి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 2020లో దుబ్బాక ఎమ్మెల్యేగా , 2024 లో మెదక్ పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించిన తన స్వగ్రామ ప్రజల , దుబ్బాక నియోజకవర్గ ప్రజల , మెదక్ పార్లమెంట్ ప్రజల ఆశీర్వాదలతో ఈ స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. పుట్టిన నేలకు ఏదో ఒకటి చేయాలని లక్ష్యంతో తన స్వగ్రామంలో అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగిందన్నారు.అనంతరం ఎనగుర్తి గ్రామంలో మాట్లాడుతూ..ఎనగుర్తి గ్రామం నుంచి బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల వరకు కోటి రూపాయలతో వారం రోజుల్లో రోడ్డు పనులను ప్రారంభించడం జరుగుతుందని ఎనగుర్తి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.నూతన గ్రామ పంచాయతీ భవనం, అంగన్ వాడీ కేంద్రానికి భవనం మార్చి 31 వరకు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, కొండాపూర్ సర్పంచ్ జిగిరి అమర్,కౌన్సిలర్ మెరుపుల సాయి కుమార్ గౌడ్ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రి మాత దేవాలయంలో యంత్ర హోమం,విగ్రహ ప్రతిష్ఠ

దుబ్బాక,ఫిబ్రవరి 20 నేటి మన దేశమ్ సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని రామక్కపేట, ధర్మాజీపేట, చౌదరిపల్లి, శివారుల్లోని ఆకారం రోడ్డులో నూతనంగా ఏర్పడిన శ్రీ గాయత్రి మాత దేవాలయంలో యంత్ర హోమం,విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి.వేద పండితులు, పూజారుల చేత పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ గాయత్రి మాత విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ఈరోజు నుంచి ఫిబ్రవరి 22, ఆదివారం వరకు కొనసాగనున్నాయి. చివరి రోజు యజ్ఞ హోమాలు, పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతాయి. చుట్టూ ప్రక్కల గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు సుంకోజీ మనోజ్ కుమార్ కోరారు. అనంతరం, గాయత్రి మాత ఆలయానికి లచ్చపేట గ్రామానికి చెందిన సింది రాజేశ్వర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గుడి గంటను భక్తిభావంతో బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి మాత దేవాలయ సభ్యులు గురుస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నిశ్చతార్థానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

- నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్

దుబ్బాక, ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని బేగంపేట గ్రామ సర్పంచ్ అన్న బోయిన చంద్రశేఖర్ సోదరుడు అన్న బోయిన నర్సింలు-యాదమ్మ ల కుమార్తె అర్చన, సాగర్ ల నిశ్చితార్థ కార్యక్రమానికి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ హాజరైకాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి ఎల్లన్న గారి వంశీచందర్ రెడ్డి, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉద్దమారి సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంపల్లి భీం రావు, మారి దుబ్బరాజు, ఉద్ధమారి ముత్యాలు, పంజా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ పై సమీక్షా

జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ ప్రతినిధి : సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ గూర్చి ఏంపిడిఓ లు, హౌసింగ్ ఏఈ, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమండలాల్లో ఇందిరమ్మ గృహాలు ఎన్ని మంజూరు, ఎన్ని గ్రౌండింగ్, నిర్మాణంలో ఉన్నవి బేస్మెంట్, గోడలు, స్లాబ్, స్థాయిలలో ఎన్ని, నిర్మాణం మొదలు పెట్టి మధ్యలో పనులు ఆగినవి ఎన్ని, పే మెంట్ వివరాల గూర్చి ఆరా తీశారు.మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కావాలని మంజూరు అయినను కట్టుకొని వారితో చర్చించి ఎందుకు గల కారణాలను తెలుసుకోవాలని సుముఖంగా లేని అప్లికేషన్ డిలీట్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు.ఎంపిడిఓ, ఎంపీఓ ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామం వారిగా ఆయా స్థాయిలో ఉన్న నిర్మాణాలను తరచూ పర్యవేక్షణ చేస్తూ గృహ నిర్మాణాలను పూర్తి చేయించాలని తెలిపారు.ఆయా స్థాయిలో పూర్తి కాగానే పోటో క్యాప్చర్ చెయ్యాలని గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పే మెంట్ విషయంలో లబ్ధిదారులకు గల అపోహలను తొలగించాలని తప్పనిసరిగా ప్రభుత్వం లబ్ధిదారులకు నిధులు వారి ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు.

జీవన్ రెడ్డికి అవమానం జరగకుండా చూడాలి

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (నేటి మన దేశమ్)మాజీ ఎమ్మెల్సీ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో అవమానం జరగకుండా చూడాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ ను, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, లను శుక్రవారం ఆయన కోరారు. 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్ని ఆపర్లు వచ్చినా బయటకు వెళ్లలేదని ఆయన గుర్తు చేశారు. ఈ వాక్యాలు కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వ్యవహారాలపై చర్చకు దారితీశాయి. జీవన్ రెడ్డికి గౌరవం వచ్చే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లను మీడియా ద్వారా కోరుతున్నాను.

13 నుంచి రెవెన్యూ క్రీడలు: ఆర్డీవో

టెక్కలి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశం) : జిల్లా కేంద్రం శ్రీకాకుళంలో వచ్చే నెల 13 నుంచి 15వ తేదీ వరకు రెవెన్యూ క్రీడలు నిర్వహించనున్నట్టు ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి తెలిపారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై క్రీడలు నిర్వహణ, కల్చరల్ ఈవెంట్స్‌పై సమీక్షించారు. జిల్లా కేంద్రంలో డిప్యూటీ కలెక్టర్ క్యాడర్ స్థాయి అధికారులతో ఈ రెవెన్యూ క్రీడలు ప్రారంభమవుతాయని వివరించారు. పెద్ద ఎత్తున ఆయా మండలాల నుంచి క్రీడాకారులు ఈ రెవెన్యూ క్రీడల్లో పాల్గొనే టట్లు చూడాలని రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ క్రీడలు. స్నేహ భావంతో జరిగేటట్లు చూడాలని ఆర్డీవో వారికి దిశా నిర్దేశించారు. ఆర్డీవోను కలిసిన వారిలో డీవీఎస్ఎన్ రాజు, నాయక్, లింగరాజు, రామారావు, నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

'క్రీడా పోటీలు విజయవంతం చేయాలి'

పలాస : జిల్లా కేంద్రంలో డిప్యూటీ కలెక్టర్ కేడర్ స్థాయిలో వచ్చే నెల 13 నుంచి 15వ తేదీ వరకూ నిర్వహించనున్న రెవెన్యూ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని పలాస రెవెన్యూ డివిజన్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యుల బృందం కోరారు. ఈ మేరకు గురువారం పలాస ఆర్డీవో వెంకటేష్‌ను కలిసి మాట్లాడారు. ఈ పోటీల్లో పలాస డివిజన్ అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారని, విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు డీవీవీఎస్ఎన్ రాజు, నాయక్, లింగరాజు ఆర్.రామారావు,గిరిరాజు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్

కదిరి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశం) : కేసుల సత్వర పరిష్కార మార్గమే లక్ష్యంగా మార్చి 14న జాతీయ లోక్ అదాలతను నిర్వహిస్తున్నామని, దాన్ని విజయవంతం చేయాలని న్యాయాధికారులు జయలక్ష్మి, లోకనాథం సూచించారు. స్థానిక కోర్టులో న్యాయవాదులు, బ్యాంక్ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నగదు వ్యవహారాలు, భార్యభర్తలు, రెవెన్యూ సమస్యలు, కార్మిక, చెక్‌బౌన్స, విద్యుత, నీటి బిల్లులు తదితర సమస్యలను ఈ లోకదాలత ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.

సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

రాయదుర్గం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక పిలుపుమేరకు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రాయదుర్గంలో శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయం వద్ద సహకార సంఘాల ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి హనుమంత రెడ్డి, ఉపాధ్యక్షులు రమణారెడ్డి, మోహన మంగళం, డివిజన్ కార్యదర్శులు ఆంజనేయులు, రామాంజనేయులు, నారాయణస్వామి, నరసప్ప, పిఎసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు. వీరికి సీఐటీయూ, ఏఐటీయూసీ, సిపిఎం, సిపిఐ, ఏపీ రైతు సంఘం, ఏఐవైఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు.

23 నుంచి 27 వరకు రిలే నిరాహారదీక్షలు

విజయనగరం,ఫిబ్రవరి 20 (నేటి మనదేశం) : ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మిగిలిన మినీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ఇందిరా, పార్వతీ పురం అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు అలివేలు, గౌరీమణి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇందిర మాట్లాడుతూ పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని, వీరికి వేతనాల పెంపు, తదితర సమస్యలు పరిష్కరించాలని 2023 డిశంబర్లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె ముగింపు సందర్భంగా నేటి నాయకులు హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వంగా ఏర్పడిన తర్వాత కూడా అంగన్వాడీల వేతనాలు పెంచలేదని విమర్శించారు. అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేస్తామని జిఒ 8 ఇచ్చారని, అయితే నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టం అమలుచేయడానికి నిబంధనలు రూపొందించక పోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 డిశంబర్ తర్వాత కొంత మంది రిటైర్మెంట్ అయ్యారని, కొంత మంది సర్వీసులో ఉండి మరణించారని వారికి ఎటువంటి బెనిఫిట్ రావడంలేదని తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలుకావడం లేదనీ, హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయ జోక్యం వల్ల అర్హులు ప్రమోషన్లు కోల్పోతున్నారని దీన్ని వెంటనే అరికట్టాలని కోరారు. ప్రీస్కూల్ పిల్లలకు సాయం త్రం ఇస్తున్న స్నాక్స్‌ను నిలిపివేయడం దారుణమన్నారు. ఈ సమస్యలపై ఈనెల 23 నుంచి 27 వరకు రిలే నిరాహారదీక్షలు, ప్రాజెక్టు, జిల్లా స్థాయిల రిలే నిరాహార దీక్షలు, మార్చి 2న విజయవాడలో మహా ధర్నా జరగనుందని, కావున అంగన్వాడీ వర్కరుల హెల్పర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, గ్రాట్యూటీ అమలుకు గైడ్‌లైన్స్ రూపొందించి, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేడా లేకుండా అందరికీ అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మేనెల అంతా వేసవి సెలవుల జిఒ వెంటనే ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళనను మరింత ఉధృత చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్టార్ నాయకులు కె.రాజేశ్వరి, జ్యోతి, గౌరి, కృష్ణవేణి, సాయి, లక్ష్మి, చిన్నమ్ములు, టి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం: ఎస్పీ

విజయనగరం క్రైం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశం) : జిల్లా లోని ప్రజలు అప్రమత్త తతో వ్యవహరిస్తే, సైబర్ మోసాల నుంచి రక్షణ పొందవచ్చునని ఎస్పీ దామో దర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ మోసాల పట్ల అవగాహన, అప్రమత్తతే ఆయుధమని.. ఓటీపీలను, వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ ఎత్తడం, అనుమానాస్పద లింక్‌లను ఓపెన్ చేయడం చేయరాదన్నారు. ఇటీవల ట్రాఫిక్ చలానా పేరుతో లింక్‌లు, ఏపీకే ఫైల్స్ పంపి అమాయక ప్రజలను సైబర్ నేర గాళ్లు దోచుకుంటున్నారని ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్లకు కొన్ని లింకులు, క్యూఆర్ కోడ్స్, సందేశాలు, ఈ మెయిల్స్‌ని పంపి, వారి బ్యాంకు ఖాతాల సొమ్ము కాజేస్తున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్ కాల్ చేసి 'మీరు మాదకద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారు..

డిజిటల్ అరెస్టు చేస్తున్నాం.. ఎన్‌ఫోర్సుమెంటు, సీఐడీ, సీబీఐ అధికారులం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఎవరైనా ఈ తరహాలో కాల్స్ వస్తే 100/112కి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

బావిలో చిరుత మృతదేహం

రాయదుర్గం ఫిబ్రవరి 20 (నేటి మనదేశం) :అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణ సమీపంలోని కొండపై ఏనుగుల బావిలో చిరుత మృతదేహం శుక్రవారం తెల్లవారుజామున స్థానికులకు కనిపించింది. కొండపై వాకింగ్కు వెళ్ళిన కొందరు చిరుత మృతదేహాన్ని ఏనుగుల బావిలో గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. జిల్లా అటవీ అధికారి, క్రింది స్థాయి అధికారులు చిరుత కళేబరాన్ని పోస్టుమార్టం చేసే సిబ్బంది రాయదుర్గం రానున్నారు. చిరుత ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించిందా లేదా ఎవరైనా చంపి మృతదేహాన్ని బావిలో పడవేశారా అను విషయాన్ని నిర్ధారించేందుకు చిరుత కళేబరాన్ని బొందనకల్ అటవీ ప్రాంతంలో పోస్టుమార్టం చేయనున్నారు.

ఎమ్మిగనూరు ఏజీపీగా రసీదుల్లా నియమకం

ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది రషీదుల్లాను స్థానిక జూనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి)గా ప్రభుత్వం నియమించింది. శుక్రవారం జిల్లా కలెక్టర్ సిరి ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డికి రుణపడి ఉంటానని, కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో మున్సిపల్ న్యాయ సలహాదారిగా పని చేశారు. ఈ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

సొంతింటి కల నెరవేర్చుకుంటున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

– సతీమణితో కలిసి సొంతింటికి భూమి పూజ

హిందూపురం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశం) : హిందూపురం శాసనసభ్యులు, సినీ నటుడు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారు. శుక్రవారం సతీమణి వసుంధర దేవితో కలిసి ఎమ్మెల్యే బాలకృష్ణ సొంతింటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. హిందూపురంలో హ్యాట్రిక్ విజయంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ... ఇన్ని రోజులు అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలో ఓ ఇంటి వాడవుతున్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచిన ఎమ్మెల్యే బాలకృష్ణ.. నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుంచి వచ్చి వెళుతుంటారు. అయినా నియోజకవర్గ ప్రజలు కానీ, కార్యకర్తలు, అభి మానులు... ఎమ్మెల్యే బాలకృష్ణ ఎప్పుడు హిందూపురం వచ్చిన అంతే ఉత్సాహంతో ఉంటున్నారు. ఇటీవల ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణపై సంచలన ఆరోపణ చేశారు. హైదరాబాదులో ఉండే బాలకృష్ణ, హిందూపురంలో పరిపాలిస్తున్నారంటూ విమర్శించారు. వారు చేసిన కామెంట్స్ హిందూపురంలో ప్రకంపనలు పుట్టించాయి. ప్రత్యర్థులకు హిందూపురంలో తాను స్థానికుడిని కాదు అని చేస్తున్న వ్యాఖ్యలకు.. అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్ణయించుకున్నారు. దీంతో హిందూపురం పట్ట ణంలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. హిందూపురం సమీపంలోని వన్నమ్మ కాలనీలో సర్వే నెంబర్ 445లో 81 సెంట్ల భూమిని ఎమ్మెల్యే బాలకృష్ణ కొనుగోలు చేశారు. ఆ స్థలంలో మూడంతస్తుల భవనంతో పాటు.. స్విమ్మింగ్ పూల్, ఆహ్లాదకరమైన ఉద్యానవనం, ఇతర సౌకర్యాలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం. తమ అభిమాన నటుడు, హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ కొత్త ఇల్లు ఎలా ఉంటుందో అని హిందూపురంలో ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పార్వతీపురం,ఫిబ్రవరి 20 (నేటి మనదేశం) : ప్రభుత్వ పథ కాలను ప్రజల్లోకి చేరవేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులేనని, అటువంటి ఉద్యోగులు, ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సివిల్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఉద్యోగులకు ఏ రకమైన సమస్యలు ఉన్నా, సంకోచించకుండా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. సమావేశం జరుగు తుండగానే, ఉద్యోగులు విన్నవించిన కొన్ని చిన్నపాటి సమస్యలకు కలెక్టర్ అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు. ఇతర సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పని ఒత్తిడికి గురవుతున్న గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల పని భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఐవీఆర్ఎస్ కాల్స్ పట్ల పునఃపరిశీలించాలని కోరగా, వాటిని పరిశీలించడం జరిగిందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న మహిళలతో ఆటలు, క్రీడలు, పాటలు వంటివి నిర్వ హించుకొని సన్మానం చేసుకునేందుకు ఆ రోజు అనుమతిని మంజూరు చేశారు. అనంతరం వివిధ ఉద్యోగ సంఘ నాయకులు జిల్లా కలెక్టరును దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్, కార్యదర్శి కె.రంగాచారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు అందిస్తున్న సహాయ సహ కారాలతో జిల్లాను అభి వృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. సమావేశంలో ఎపి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొట్టాపు శ్రీరామ్మూర్తి, లక్ష్మీకుమార్, యుటిఎఫ్ నాయకులు మురళీ మోహన్, పిఆర్‌టియు తవిటి నాయుడు, ఎపిటిఎఫ్ కూర్మినాయుడు, ఎస్‌టియు పురుషోత్తం, ట్రెజరి, కో-ఆపరేటివ్, వైద్య ఆరోగ్యం, పశు సంవర్ధక, క్లాస్ 4 యూనియన్ తదితర సంఘాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.కలెక్టర్‌కు యుటిఎఫ్ వినతిజిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ జిల్లా నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సివిల్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్య సంఘాల సమావేశం సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భాస్కరరావు చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం బియ్యం అనేక పాఠశాలల వద్దకు చేర్చడం లేదని, దీన్ని సరిచేయాలని కోరారు. నాడు-నేడులో భాగంగా మధ్యలో ఆగిపోయిన తరగతి గదుల నిర్మాణాలను, ఇతర మౌలిక సదుపాయాలు కల్పనను పూర్తి చేయాలని కోరారు. విద్యార్థుల సంఖ్య 45 దాటిన అన్ని ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా మార్పు చేయాలన్నారు. పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం నిర్వహణను ఉపాధ్యాయులకు భారం కాకుండా అవసరమైన నిధులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడి కలుగకుండా చూడాలని కోరారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్నతీకరింపబడిన పండిట్, పిఇటి పోస్టులకు అర్హులైన ఉపాధ్యాయుల నుంచి స్కూల్ అసిస్టెంట్, పిడి ఉద్యోగోన్నతులు ఇవ్వాలని కోరారు.

30 గంటల దీక్షల పోస్టర్ ఆవిష్కరణ

కాజులూరు, కరప, ఫిబ్రవరి 20 (నేటి మనదేశం) : ఈనెల 23, 24 తేదీల్లో కలెక్టరేట్ వద్ద నిర్వహించే 30 గంటలు దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎప ి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడారు. కూటమి పార్టీల అధినేతలు ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. తీరా అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా కౌలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. గతంలో కౌలు రైతులకు ఉన్న సిసిఆర్‌సి చట్టాన్ని రద్దుచేసి కౌలు రైతులకు మేలు జరిగేలా 2011లో ఉన్న ఎల్ఇసి చట్టాన్ని తీసుకొస్తామని చెప్పారని అన్నారు. గత రెండేళ్లుగా కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో ప్రభుత్వ సాయాన్ని అందివ్వలేదన్నారు. తొల కరిలో నష్టపోయిన పంట నష్టం నేటికీ వేయ లేదని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా నేటికీ ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నేపథ్యంలోనే కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23, 24 తేదీల్లో 30 గంటల దీక్షను రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో కౌలు రైతులు పెద్దఎత్తున పాల్గొని ప్రభు త్వానికి కనువిప్పు కల్పించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సువారు గోవిందు, కురుపూడి భూచక్రం, పెద్దింశెట్టి త్రిమూర్తులు, నరాల శ్రీనివాసరావు, కట్ట దశరథుడు, పెద్దిన్‌చెట్టు కొండలరావు, కడలి గోవిం దు, మేడిశెట్టి రామారావు, వనం శ్రీనివాసరావు, పింకీ శ్రీనివాసరావు, కుప్పిశెట్టి తులసిరాజు పాల్గొన్నారు. అలాగే కరప మండలంలోని అరట్లకట్ట, కొంగోడు, కొరిపల్లి, గొడ్డటిపాలెం, నడుకుదురు గ్రామాల్లో రాజశేఖర్ పర్యటించారు. 30 గంటల దీక్షను జయప్రదం చేయాలని పోస్టర్‌ను అంటిం చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నులుకర్తి వెంకట రమణ, మెరిగి శ్రీను, కందుల కాశీ విశ్వేశ్వరావు, పెంకే చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

కుల బహిష్కరణ అబద్ధం

సామాజిక సమరసత వేదిక నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు

జగిత్యాల,రూరల్ ఫిబ్రవరి 20(నేటి మన దేశమ్ ప్రతినిధి)::గత వారం రోజుల క్రితం జిల్లాలోని బీరుపూర్ మండలం కందేనకుంట గ్రామంలో కుటుంబ బహిష్కరణ జరిగిందంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చిన సంఘటనలో నిజా నిజాలు తెలుసుకోవటానికి జగిత్యాల జిల్లా సామాజిక సమరసతా వేదిక సభ్యులు శుక్రవారం బీర్పూర్ మండలంలో గల నాయకపు గూడెం గ్రామాన్ని సందర్శించారు. సామాజిక సమరసత వేదిక రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆకుతోట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సభ్యుల బృందం పర్యటించి నిజా నిజాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సంఘటనకు కారణమని చెబుతున్న సర్పంచ్ కొమిరె నర్సయ్య మృతుడు ఏదుల రాజేశం కుటుంబ సభ్యులను కలసి విచారించామని తెలిపారు. మృతుడు రాజేశం కుటుంబం ,సర్పంచ్ అంతా కూడా దగ్గరి బంధువులేనని, మృతుడికి మామ వరస అయ్యే కొమిరె పోచయ్య కు సంబంధించి ఆ గ్రామంలో కొంత వివాదం నెలకొని ఉందన్నారు.చనిపోయిన సమయంలో ఆ వ్యక్తితో జరిగిన వాగ్వివాదంతో ఆ శవాన్ని దహన సంస్కారాలకు తాను ఒక్కన్నే తీసుకుని వెళ్తానని సర్పంచ్, గ్రామస్తులతో గొడవపడి ,ఆ శవాన్ని కుటుంబ సభ్యులతో కలిసి తీసుకెళ్లాడని వివరించారు. అంతేతప్ప మృతుడి కుటుంబాన్ని సర్పంచ్ గాని గ్రామ పెద్దలు గానీ బహిష్కరించడం జరగలేదన్నారు.పైగా చనిపోయిన వ్యక్తి కుటుంబము సర్పంచ్ దగ్గర బంధువులేనని,అంతేకాక చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు సర్పంచ్ ఆర్థికంగా కూడా సహాయం చేయడం జరిగిందన్నారు. జరిగిన ఈ సంఘటనను గతంలో రిపోర్టర్ గా పనిచేసి ప్రస్తుతం ఉపాధి నిమిత్తం విదేశాల్లో లో ఉన్న అదే గ్రామానికి చెందిన ఏదుల శంకర్ భార్య ఈ విషయాన్ని అతనికి చెప్పడంతో అతడు దాన్ని తప్పుగా ప్రచారం చేయగా ఆ వీడియో వైరల్ అయిందన్నారు. ఈ సంఘటనకు సంబంధించి అధికారులు కూడా గ్రామాన్ని సందర్శించి విచారణ చేయడం జరిగిందని,తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు తెలిపినట్లు సర్పంచ్, మృతుడి కుటుంబ సభ్యులు తమకు తెలపడం జరిగిందని వెంకటరమణారెడ్డి తెలిపారు. ఏది ఏమైనా సున్నిత విషయాలపై ముందు వెనుక ఆలోచించకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వల్ల సమాజంలో విభజన వచ్చే అవకాశం ఉంటుందని ఇలాంటి విషయాలపై మీడియా గానీ సోషల్ మీడియా గానీ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.ఈ పర్యటనలో ఆకుతోట వెంకటరమణా రెడ్డి తో పాటు సామాజిక సమరసత వేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్, గౌరవ అధ్యక్షుడు కనికరం లచ్చన్న, రవితేజ బీరెల్లి సంతోష్ తదితరులు ఉన్నారు.

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల,ఫిబ్రవరి 20(నేటి మన దేశమ్ ప్రతినిధి)::సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం ఆని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలోని ప్రజలు అందరు తమ సాంప్రదాయాలు,సంస్కృతులను కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఆయన ఆలోచనలు, బోధనలు గిరిజన జాతులకు అపారమైన స్ఫూర్తినిచ్చాయని , వారి బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. చెడు అలవాట్లను విస్మరించి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఉన్నతమైన జీవన విధానాన్ని పెంపొందించుకోవడానికి మంచి సంస్కృతులు, సాంప్రదాయాలను కొనసాగించాలని తెలిపారు. వారి ఆలోచనలు, బోధనలు, గిరిజన జాతులకు, తెగలకు ఎంతో గొప్ప స్ఫూర్తిని అందించాయని అలాంటి మహనీయుల బాటలో సమాజంలో అందరు కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సాంప్రదాయ వేషధరణ ధరించి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ అభినందించి శాలువాలతో సత్కరించారు.ఈ జయంతిని పురస్కరించుకొని చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, కళాకారుల పాటలు ప్రత్యేకంగా అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.రాజ్ కుమార్,జిల్లా అధికారులు,గిరిజన సంఘ నాయకులు,ఉద్యోగులు,విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డి,ఫిబ్రవరి 20.(నేటి మనదేశమ్ ప్రతినిధి)జిల్లా కేంద్రానికి పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ కి స్వాగతం పలికి సత్కరించిన నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.ఈ సందర్భంగా మంత్రి చైర్ పర్సన్ ని అభినందిస్తూ కామారెడ్డి నగరాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది.ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం తరుపున తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ షాలువాతో సత్కరించడం జరిగింది.అలాగే జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ మరియు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లను కూడా మున్సిపల్ చైర్ పర్సన్ మర్యాద పూర్వకంగా షాలువా తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, కామారెడ్డి మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు

ఆదిలాబాద్ ఫిబ్రవరి 20 (నేటి మన దేశమ్ ప్రతినిధి.ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ దంపతులు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని మావల లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి చైర్మన్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ దామోదర్ రెడ్డి,మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్,అట్ల గోవర్ధన్ రెడ్డి,రేండ్ల రాజన్న,రావుల ప్రవీణ్, మోసిన్,దోసలి సంతోష్ ,ఆరె గంగన్న ,కొత్తపల్లి అడెల్లు,గంగన్న తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ కు కంది శ్రీనివాస రెడ్డి సత్కారం

ఆదిలాబాద్ ఫిబ్రవరి 28 (నేటి మన దేశంమ్ ప్రతినిధి.రాజకీయాలలో డబ్బు ప్రధానం కాదని నీతి నిజాయితీ నిబద్ధత ప్రజలకు మంచి చేసి వారి విశ్వాసాన్ని పొందడం ముఖ్యమని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ లతో పాటు పార్టీ కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించారు.బండారి అనూషను చైర్ పర్సన్ చేసినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.సెక్యులర్ పార్టీల మద్దతుతో ఇది సాధ్యపడిందన్నారు.బీఆర్ఎస్ ఎఏఐఎమ్ పార్టీ నాయకులు, స్వతంత్ర కౌన్సిలర్లతో మాట్లాడి ఒప్పించగలిగామన్నారు.పట్టణ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని అనూషను కోరారు.తను నమ్ముకున్నవారికోసం తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానన్నారు.తనకు పదవి దక్కేలా చేసిన కంది శ్రీనివాస రెడ్డికి బండారి అనూష సతీష్ ధన్యవాదాలు తెలిపారు.ఒక్కరూపాయి కూడా తమతో ఖర్చు పెట్టించకుండా ఒక ఆడబిడ్డకు కానుక ఇచ్చినట్టుగా తనకు మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని కానుకగా ఇచ్చారన్నారు.నిత్యం ప్రజా సేవలో ఆదిలాబాద్ పట్టణ అభివద్ధికి తన శాయ శక్తులా పని చేస్తానని ఆమె అన్నారు.నమ్ముకున్నోళ్లకు కంది శ్రీనివాస రెడ్డి దేవుడు లాంటి వాడని బండారి సతీష్ అన్నారు.తనను నమ్ముకునే కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు కౌన్సిలర్లు మంగేష్ ,అన్నపూర్ణ, శాంతన్ రావు,రాందాస్ నాక్లే, సుధాకర్ గౌడ్,భూపల్లి శ్రీధర్, శ్రీలేఖ,రఫీక్,తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల,ఫిబ్రవరి 20(నేటి మన దేశమ్ ప్రతినిధి):: జగిత్యాల ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ రహదారి పనులకు సంబంధించిన అవార్డు కాపీలను రైతులకు త్వరగా ఇవ్వాలని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు .మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యే విధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన, నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్, తహసీల్దార్ లు రామ్మోహన్, వరందన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులపై ఆరా ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ ఫిబ్రవరి 20 (నేటి మన దేశమ్ ప్రతినిధి. పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ (ఆర్ ఓ బి) పనుల స్థలాన్ని ఈరోజు ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైల్వే అండర్ బ్రిడ్జ (ఆర్ యు బి)రైల్వే ఓవర్ బ్రిడ్జ (ఆర్ ఓ బి) పనుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.104.50 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు.ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత పట్టణంలోని ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.పనులు వేగవంతంగా పూర్తి కావడానికి రైల్వే ,రెవెన్యూ ,పోలీస్,ట్రాఫిక్, ఆర్/బి,మున్సిపల్ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఎమ్మెల్యే తెలిపారు.సంబంధిత అధికారులు పరస్పర సహకారంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఆయన అభినందించారు.ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి కావడానికి పట్టణ ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ,ఆర్డీవో, డీఈ (ఆర్/బి),మున్సిపల్ కమిషనర్,బాలూరి గోవర్ధన్ రెడ్డి,బీజేపీ నాయకులు గంటా జీవన్,రాకేష్ ,నగేష్ రెడ్డి.పాల్గొన్నారు.

మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అస్వస్థత... కిమ్స్ కు తరలింపు

ఆందోళనకు గురైన జీవన్ అభిమానులు

పరామర్శించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల,ఫిబ్రవరి 20(నేటి మన దేశమ్ ప్రతినిధి):మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డి అస్వస్థకు గురి కాగా కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స చేయించగా మెరుగైన చికిత్స కోసం గురువారం రాత్రి హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆయన వర్గానికి కౌన్సిలర్ టికెట్ల కేటాయింపులోను, చైర్పర్సన్ ఎన్నిక విషయంలోనూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు ఆయన వర్గానికే ప్రాధాన్యత ఇవ్వడంతో కొంత ఇబ్బందికి గురయ్యారు.అయితే గురువారం జగిత్యాల నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఇంటికి చేరుకున్నారు.ఉన్నటుండి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురికాగా వెంటనే సమీపంలోని ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన డాక్టర్ మరింత మెరుగైన వైద్య కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా జీవన్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.పరీక్షించిన డాక్టర్లు ఆయనకు బ్లడ్ తక్కువగా ఉందని, అలాగే ఒత్తిడి గురవుతున్నారని చెబుతూ చికిత్స అందిస్తున్నారని తెలిసింది.విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి జీవన్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆస్థి అని పేర్కొంటూ ఆయన నూరేళ్లు ఆరోగ్యాంగా ఉండాలని, మంచి వైద్యం అందేలా చూస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.జీవన్ రెడ్డి అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఆందోళన కు గురయ్యారు.మాజీ తాటిపర్తి జీవన్ రెడ్డి రెగ్యులర్ మెడికల్ చెకప్ లో భాగంగానే ఆస్పత్రికి వెళ్లారని,జీవన్ రెడ్డి ఆరోగ్యంగానే ఉన్నారని ఎవరూ ఆందోళన చెందవద్దని కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల,ఫిబ్రవరి 20(నేటి మన దేశమ్ ప్రతినిధి):అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 16వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రారంభించారు. లబ్ధిదారుని దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రతి అర్హునికి లబ్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 6,500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం వారి కడుపు నింపుకొని, ఆర్థికంగా బలపడడమే లక్ష్యంగా నియోజకవర్గాన్ని దోచుకున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లను మంజూరు చేసి అందరికీ సొంతింటి కల నెరవేరుస్తామన్నారు . కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాలలో కూడా ఇందిరమ్మ నూతన గృహప్రవేశాలకు హాజరై లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బలిజ రాజారెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు ఉయ్యాల నరసయ్య, పసుల కృష్ణ ప్రసాద్, ఉయ్యాల శేఖర్, పసుల చిన్నయ్య, మగ్గిడి వెంకటి, బలిజ శివప్రసాద్, లబ్ధిదారుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలే రక్షణ కవచం

- హుస్నాబాద్ ఏసిపి సౌదారపు సదానందం

హుస్నాబాద్ ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలే రక్షణ కవచాలు అని హుస్నాబాద్ ఏసిపి సౌదారపు సదానందం అన్నారు. శుక్రవారం రోజున హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ సర్పంచ్లు, ఉ పసర్పంచ్లలు వార్డు సభ్యులతో ఎస్సై లక్ష్మారెడ్డితో కలిసి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి ప్రజాప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ప్రధాన కూడళ్లు, వీధులు, ప్రజా ప్రదేశాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు గ్రామ భద్రత మరింత బలోపేతం అవుతుందన్నారు. గ్రామాల్లో కొత్తగా విగ్రహ ప్రతిష్ఠలు చేపట్టాలనుకుంటే సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకపోతే అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఉంటుందని హెచ్చరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో యువతతో పాటు ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలు పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.

ఏప్రిల్ 19న 4వ తెలంగాణ పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించనున్న పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా

హైదరాబాద్, ఫిబ్రవరి 20: (నేటి మనదేశం): పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పి.ఆర్.ఎస్.ఐ), హైదరాబాద్ చాప్టర్, 4వ తెలంగాణ రాష్ట్ర ప్రజా సంబంధాల సమావేశాన్ని ఏప్రిల్ 19, 2026న హైదరాబాద్‌లో నిర్వహించనుంది. ఈ సమావేశం "తెలంగాణ రైజింగ్ 2047: కమ్యూనికేషన్, ఇన్నోవేషన్ మరియు సాధికారత" అనే ఇతివృత్తంతో నిర్వహించబడనుంది. బహుళ నేపథ్య సెషన్‌లుగా విస్తరించి ఉన్న ఈ ఒకరోజు సమావేశం, కమ్యూనికేషన్ వ్యూహాలు, విధాన కమ్యూనికేషన్, సాంకేతిక స్వీకరణ, మీడియా ఆవిష్కరణ, స్టార్టప్ సంస్కృతి, పర్యాటకం మరియు సంస్కృతి, బ్రాండ్ నిర్మాణం, యువత ఉపాధి మరియు ప్రజలపాత్ర వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. ఈ సమావేశంలో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న సంస్థల నుండి తెలంగాణ ప్రజా సంబంధాల అవార్డులకు ఈ క్రింది విభాగాల కింద నామినేషన్లను ఆహ్వానిస్తున్నారు: డిజిటల్ పిఆర్ ఆ సోషల్ మీడియా కమ్యూనికేషన్ క్రయసిసి మ్యానేజ్మెంట్ / రెపుటేషన్ మ్యానేజ్మెంట్ కాంట్రిబ్యూషన్ టూ కమ్యూనిటీ / కార్పొరేట్ వాలంటీరింగ్ ఇంటర్నల్ కమ్యూనికేషన్ ఎంప్లాయీ ఎంగేజిమెంట్ మార్కెటింగ్ కమ్యూనికేషన్స్ మీడియా రిలేషన్స్ /ఇన్ఫ్లుయెన్సర్ క్యాంపైన్స్ సి.ఎస్.ఆర్ మరియు ఈ.ఎస్.జి క్యాంపైన్స్ డిజిటల్ / సోషల్ మీడియా క్యాంపైన్స్ఈవెంట్ మేనేజ్మెంట్ / ఎక్స్ పిరిమెంటల్ మార్కెటింగ్ పి.ఆర్ క్యాంపైన్ ఆఫ్ ది ఇయర్ – తెలంగాణ; కార్పొరేట్ వీడియో ప్రొడక్షన్ హౌస్ జర్నల్స్ / న్యూస్ లెటర్స్ వార్తాలేఖలు కార్పొరేట్ వెబ్‌సైట్‌లు ఇ-జైన్‌లు / బ్లాగ్స్ కాఫీ టేబుల్ బుక్స్ , వాల్ క్యాలెండర్లు, డైరీలు, బ్రోచర్‌లు మరియు ఆన్యువల్ రిపోర్ట్స్ వంటి కార్పొరేట్ ప్రచురణలు సమర్పించిన ఎంట్రీలు జనవరి 1, 2024 నుండి డిసెంబర్ 31, 2025 మధ్య కాలంలో జరిగిన పనితీరుకు సంబంధించినవి అయి ఉండాలి. అవార్డు ఎంట్రీలను సమర్పించడానికి చివరి తేదీ మార్చి 15, 2026. ఈ సమావేశానికి పి.ఆర్.ప్రొఫెషనర్లు, కార్పొరేట్ కమ్యూనికేషన్ నిపుణులు, మీడియా నిపుణులు, ప్రభుత్వ అధికారులు, విద్యావేత్తలు, ఆవిష్కర్తలు, పరిశ్రమ నాయకులు, యువ కమ్యూనికేషన్ ఆశావహులు మరియు విద్యార్థులు ప్రతినిధులుగా నమోదు చేసుకోవాలని ఆహ్వానించబడ్డారు. ఆసక్తితో పాల్గొనదలచినవారు మరిన్ని వివరాలకు 98493 21641 / 98665 82101 / 99480 77535 నంబర్లలో సంప్రదించగలరు. యాదృచ్ఛికంగా, పి.ఆర్.ఎస్.ఐ హైదరాబాద్ చాప్టర్ 1988, 2000 మరియు 2019లో 3 అఖిల భారత ప్రజా సంబంధాల సమావేశాలను నిర్వహించింది; 1980 మరియు 2013 మధ్య 12 ఆంధ్రప్రదేశ్ ప్రజా సంబంధాల సమావేశాలను నిర్వహించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత, చాప్టర్ 2017, 2018 మరియు 2022లో3 తెలంగాణ రాష్ట్ర ప్రజా సంబంధాల సమావేశాలను విజయవంతంగా నిర్వహించింది.

ఈటల రాజేందర్ కు ఘన సన్మానం

హయత్ నగర్,బి.ఎన్.రెడ్డి నగర్ అభివృద్ధికి కృతజ్ఞతలు.

ఎల్బీనగర్/ (నేటి మనదేశం): (ఫిబ్రవరి 20):హయత్ నగర్ మరియు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని తాజా మాజీ కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు.హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మరియు బి.ఎన్.రెడ్డి నగర్ తాజా మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి షామీర్పేట్‌లోని ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

ఫ్లోరిడా ఎయిర్‌పోర్టుకు డొనాల్డ్ ట్రంప్ పేరు!

ఫ్లోరిడాలోని పామ్ బీచ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పేరు మారనుంది. దీనికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరును పెట్టనున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్ త్వరలోనే దీనిపై సంతకం చేయనున్నారు. అనంతరం ఈ విమానాశ్రయం (తీబఎజూ ఎరు మార్పునకు ఫెడరల్ ఏవియేషన్ ఆమోదం కూడా అవసరం. ట్రంప్ నివాసం 'మార్ ఎ లాగో'కు కొద్ది దూరంలోనే ఉన్న ఈ ప్రాంతం ఇసుక బీచ్‌లు, లగ్జరీ ఎస్టేట్‌లకు ప్రసిద్ధి. స్థిరాస్తి వ్యాపారంలో ఉన్న ట్రంప్‌నకు.. ఆయన పేరుతో ప్రపంచ వ్యాప్తంగా అనేక భవనాలున్నాయి. అయితే, అమెరికా లోని ప్రముఖ ప్రాంతాలకు తన పేరు ఉండాలని భావిస్తున్న ట్రంప్.. ఇందుకోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. వాషింగ్టన్‌లోని కెనడీ స్మారక కాంప్లెక్స్ పేరును 'ట్రంప్-కెనడీ సెంటర్'గా మార్చేందుకు ఇప్పటికే ఆమోదం తెలిపారు. న్యూయార్క్ పెన్ స్టేషన్ (న్యూయార్క్‌లోని అతిపెద్ద రైలు, రోడ్డు కనెక్టివిటీ కేంద్రం)తోపాటు వాషింగ్టన్‌లోని డల్లెస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులకు తన పేరు పెట్టేందుకు ప్రయత్నించినప్పటికీ తీవ్ర వ్యతిరేకత వచ్చినట్లు సమాచారం.

భారత చమురు కొనుగోళ్లపై అమెరికా ప్రకటనపై ఘాటుగా స్పందించిన రష్యా

మాస్కో : చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేసిందన్న అమెరికా ప్రకటనపై రష్యా ఘాటుగా స్పందించింది. ఆ వార్తలను విశ్వసించేందుకు తగిన ఆధారం లేదని పేర్కొంది. రష్యా చమురు కొనుగోళ్లపై భారత్ తన వైఖరి మార్చుకుందని విశ్వసించేందుకు "ఎటువంటి ఆధారం" లేదని రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా బుధవారం తెలిపారు. ఈ కొనుగోళ్లు రెండు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటాయని, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని కొనసాగించడంలో తోడ్పడతాయని పేర్కొన్నారు.

రష్యా ముడి చమురు దిగుమతిని నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. స్వతంత్ర దేశాల నుండి ఆదేశాలను జారీ చేసే హక్కును లాక్కున్న అధ్యక్షుడు ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోల వ్యాఖ్యల్లో కొత్తదనమేమీ లేదని అన్నారు. ఉక్రెయిన్, యూరోపియన్ మిత్రదేశాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో వారు శాంతి పరిష్కారాన్ని కోరుకోవడం లేదని అన్నారు. అయితే రష్యా ముడి చమురు సేకరణను నిలిపివేయడానికి కట్టుబడి ఉన్నామని వాషింగ్టన్ చేసిన వాదనను భారత్ ఇప్పటికీ ధృవీకరించలేదు లేదా తిరస్కరించలేదు.

అణుస్థావరాలను బలోపేతం చేస్తున్న ఇరాన్

వాషింగ్టన్ : అమెరికాతో ఉద్రిక్తతల నేప థ్యంలో ఇరాన్ తన అణుస్థావరాలను బలోపేతం చేస్తోంది. ఇటీవల తీసిన కొన్ని ఉప గ్రహాల ఛాయా చిత్రాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయని వాషింగ్టన్ లోని ఇనిస్టిట్యూట్ ఫర్ సైన్స్ అండ్ ఇంటర్నేషనల్ సెక్యూరిటీ (ఐఎస్ఐఎస్) తెలి పింది. గతేడాది ఇజ్రాయిల్, అమెరికా చేసిన వైమానిక దాడుల్లో ధ్వంసమైన అణుస్థావ రాలను మర్మత్తులు చేయడం, బలోపేతం వంటి కార్యక్రమాలను ఇరాన్ నిర్వహిస్తుందని ఐఎస్ఐఎస్ వెల్లడించింది. ఇరాన్‌కు అత్యంత కీలకమైన సైనిక ప్రదేశాల్లో పార్చిన్ కాంప్లెక్స్ ఒకటి. రాజధాని టెహ్రాన్‌కు ఆగేయంగా 30 కిలోమీటర్ల దూరంలో ఈ కేంద్రం ఉంది. దీనితో పాటు ఇస్ఫహాన్ కాంప్లెక్స్, నటాంజ్ అణుస్థావరాలను ఇరాన్‌ను బలోపేతం చేస్తున్నట్లు ఉపగ్రహాల ఛాయా చిత్రాల పరిశీనల ద్వారా వెల్లడయిందని ఐఎస్ఐఎస్ తెలిపింది. ఒకవైపు ఇరాన్‌తో అణు కార్యాక్రమంపై ఒప్పందానికి చర్చలు జరుపు తామని చెబుతున్న అమెరికా.. మరోవైపు చర్చలు విఫలమయితే ఇరాన్‌పై సైనిక చర్యకు దిగుతామని హెచ్చరిస్తున్న సంగతి తెలిసిందే.

అంటార్కిటికాలోని మంచు నీటిలో కెమేరాకు చిక్కిన షార్క్

మెల్‌బోర్న్: ప్రపంచంలోనే అత్యంత శీతలమైన ప్రాంతంగా భావించే అంటార్కిటికాలో షార్క్ ఉనికిని శాస్త్రవేత్తలు మొదటిసారిగా వీడియోలో నమోదు చేశారు. ఇప్పటివరకు అక్కడి మైనస్ డిగ్రీల చలిలో షార్క్‌లు జీవించలేవని శాస్త్రీయ ప్రపంచంలో సాధారణ అభిప్రాయం ఉండేది. ఈ అరుదైన ఫుటేజ్‌ను మిండేరూ-యుడబ్ల్యుఎ డీప్ సీ రీసెర్చ్ సెంటర్ పరిశోధకులు సేకరించారు. మూడు నుంచి నాలుగు మీటర్ల పొడవున్న భారీ షార్క్‌ను సౌత్ షెట్లాండ్ దీవుల సమీపంలో 490 మీటర్ల లోతులో గుర్తించారు. పరిశోధకుల ప్రకారం, ఆ ప్రాంతంలోని నీటి ఉష్ణోగ్రత కేవలం 1.27 డిగ్రీల సెల్సియస్ మాత్రమే ఉంది. రిమోట్-కంట్రోల్డ్ కెమెరాల సహాయంతో ఈ ఫుటేజ్‌ను రికార్డ్ చేశారు. "మేము షార్క్‌లను ఆశించి అంటార్కిటికాకు వెళ్లలేదు. అక్కడ షార్క్‌లు లేవనేది శాస్త్రీయ ప్రపంచంలో సాధారణ నియమం. కానీ మేము చూసింది చిన్న షార్క్ కాదు -ట్యాంక్‌లా బలమైన భారీ షార్క్." అని కేంద్ర డైరెక్టర్ అలాన్ జామిసన్ తెలిపారు.సముద్ర జీవశాస్త్రవేత్తలు ఈ జాతి 'స్లీపర్ షార్క్' కావచ్చని భావిస్తున్నారు. సముద్రపు లోతుల్లో తిమింగలాలు మరియు ఇతర సముద్ర జీవుల అవశేషాలను తినడం ద్వారా ఇవి తీవ్రమైన చలిలో మనుగడ సాగిస్తున్నాయని అంచనా వేస్తున్నారు. ఇలాంటి షార్క్‌లు ఈ ప్రాంతంలో చాలా కాలంగా ఉండి ఉండవచ్చని, అయితే కెమెరాలో చిక్కుకోవడం ఇదే మొదటిసారి అని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ అంటార్కిటికా సముద్ర జీవవైవిధ్యంపై ఉన్న ప్రస్తుత అవగాహనను మార్చే అవకాశముందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. భవిష్యత్‌లో మరిన్ని లోతట్టు పరిశోధనలు చేపట్టాలని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ పరిశోధనతో తీవ్ర మైన చలి పరిస్థితుల్లో కూడా జీవులు ఎలా అనుకూలించ గలవో చూపించే కీలక ఆధారంగా నిలిచింది.

పెరూలో తాత్కాలిక అధ్యక్ష నియామకంపై విమర్శలు

పెరూ: దక్షిణ అమెరికా దేశం పెరూలో తాత్కాలిక అధ్యక్ష నియామకం వివాదానికి దారితీసింది. 83 ఏళ్ల జోస్ మరియా బాల్కాజార్‌ను తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించగా, హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నియామకం ముందస్తు ఎన్నికలు జరిగే వరకు సుమారు ఐదు నెలల కాలానికి మాత్రమే వర్తిస్తుంది. అవినీతి ఆరోపణలపై మాజీ అధ్యక్షుడు జోస్ జెరిను అభిశంసించిన తర్వాత బాల్కాజార్‌ను ఈ పదవికి ఎంపిక చేశారు. దీంతో గత దశాబ్దంలో పెరూకు ఇది ఎనిమిదవ అధ్యక్షుడు కావడం గమనార్హం.2023లో బాల్య వివాహాల నిషేధంపై జరిగిన కాంగ్రెస్ చర్చలో బాల్కాజార్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. "చిన్న వయస్సులోనే లైంగిక సంబంధాలు స్త్రీ మానసిక భవిష్యత్తుకు సహాయ పడతాయి" అని ఆయన వ్యాఖ్యానించినట్టు నివేదికలు వెల్లడించాయి.

కరాచిలో గ్యాస్ లీకేజీ అయి పేలుడు

- 16 మంది మృతి

కరాచి : పాకిస్తాన్ కరాచిలో ఓ నివాస భవనంలో గురువారం ఉదయం గ్యాస్ లేకేజి కారణంగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు వల్ల 16 మంది మంది మృతి చెందారు. మృతుల్లో చాలామంది చిన్నారులున్నారు. 14 మంది గాయాల పాలయ్యారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారి జామ్‌షెడ్ అషెర్ మాట్లాడుతూ.. 'ఓల్డ్ సోల్జర్ బజార్ ప్రాంతంలో ఉన్న భవనంలోని మొదటి అంతస్తులో ఈరోజు ఉదయం 4.30 గంటల సమయంలో పేలుడు సంభవించింది. ఈరోజు రంజాన్ మాసం ప్రారంభం కానుంది. అందుకే తెల్లవారు జామున ముస్లింలు సెహ్రీ (ఉపసవాసం సందర్భంగా తెల్లవారుజామున తీసుకునే ఆహారం) సందర్భంగా అందరూ మేల్కొని ఉన్నారు. ఈ సమయంలోనే ఈ పేలుడు సంభవించింది' అని ఆయన అన్నారు.

కాగా, ఈ ఘటన గ్యాస్ లీకేజీ వల్లనే జరిగిందని ఓ పోలీసు అధికారి పేర్కొన్నారు. కరాచిలో గ్యాస్ కొరత తీవ్రస్థాయిలో ఉంది. చాలామంది తక్కువ ఆదాయం వస్తున్న వారు. తమ ఇళ్లల్లో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ సిలిండర్‌లను ఉపయోగిస్తున్నారు. సంఘటనా స్థలం నుంచి 14 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని పోలీస్ సర్జన్ డాక్టర్ సమయా సయ్యద్ ధృవీకరించారు. క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ పేలుడు కారణంగా భవన నిర్మాణంలో ఒక భాగం కూలిపోయింది. రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టి.. ఘటనలో స్థలంలో ఇంకెవరి మృతదేహాలున్నాయేమోనని వెతుకుతున్నట్లు చీఫ్ ఫైర్ ఆఫీసర్ హుమాయున్ ఖాన్ అన్నారు. మృతుల్లో రెండేళ్లు నుంచి 17 ఏళ్ల మధ్య వయసు గల తొమ్మిది మంది పిల్లలున్నారు. గాయపడిన వారిలో కూడా ఏడుగురు పిల్లలున్నారు.కేవలం నెల రోజుల వ్యవధిలోనే కరాచిలో జరిగిన రెండవ అతిపెద్ద విషాదం ఇది. గత నెలలో సద్దార్ ప్రాంతంలోని హోల్‌సేల్ రిటైల్ మార్కెట్ అయిన గుల్ షాపింగ్ ప్లాజా బేస్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 79 మంది మృతి చెందారు. అనేక మంది గాయాలపాలయ్యారు.

గ్రహాంతర వాసుల సమాచారం బహిర్గతం చేస్తా: ట్రంప్

అమెరికా ప్రభుత్వం వద్ద ఉన్న గ్రహాంతర వాసుల సమాచారాన్ని బహిర్గతం చేస్తామని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఏలియన్ల సమాచారం ఉన్న ప్రభుత్వ ఫైళ్లను గుర్తించి, విడుదల చేయాలని ఈ మేరకు ఫెడరల్ ఏజెన్సీలకు మార్గదర్శకాలు జారీ చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో గ్రహాంతర వాసుల సమాచారం గురించి మాట్లాడిన నేపథ్యంలో ట్రంప్ సమాఖ్య సంస్థలకు తాజాగా ఈ మార్గదర్శకాలు జారీ చేశారు. దశాబ్దాలుగా అనేకమంది అమెరికన్లు తమ ప్రభుత్వం వద్ద ఉన్న గ్రహాంతర జీవుల సమాచారాన్ని తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని ట్రంప్ అన్నారు. అందుకే వాటికి సంబంధించిన ముఖ్యమైన.. ఆసక్తికరమైన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ఒబామా గ్రహాంతర వాసుల ఉనికి గురించి మాట్లాడుతూ ఓ రహస్య విషయాన్ని వెల్లడించారని ట్రంప్ మండిపడ్డారు. ఆయన అలా చేసి ఉండకూడదన్నారు. అయితే ఒబామా చెప్పిన రహస్యం ఏంటనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.

ఒబామా ఏమన్నారంటే..?

గతవారం ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఒబామా ఏదోఒక గ్రహంపై గ్రహాంతర వాసులు ఉండే విషయాన్ని తాను బలంగా నమ్ముతున్నానని అన్నారు. కానీ.. ఏలియన్స్‌ను అమెరికాలోని నెవాడలో ఉన్న అత్యంత రహస్య ప్రాంతం 'ఏరియా 51' (ూతీమ్ఖ 51)లో యూఎస్ ప్రభుత్వం నిర్బంధించిందనే ఊహాగానాల్లో నిజం లేదని పేర్కొన్నారు.

దౌత్యానికే ప్రాధాన్యత

- ఇరాన్‌తో అణు ఒప్పందంపై వైట్ హౌస్ వెల్లడి

వాషింగ్టన్ డిసి : ఇరాన్‌తో అణు ఒప్పందంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యూహాన్ని వైట్ హౌస్ ప్రకటించింది. ఇరాన్ విషయంలో తొలుత దౌత్యానికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని, అమెరికాతో ఒప్పం దం కుదుర్చుకోవడం ఇరాన్‌కే క్షేమమని పేర్కొంది. మరోవైపు అమెరికా ఇప్పటికే ఈ విషయంలో ఇజ్రాయిల్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతోం దని తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశంలో శ్వేతసౌధం సెక్రెటరీ కరోలిన్ లీవిట్ కీలక అంశాలపై మాట్లాడారు. 'ఇరాన్‌పై దాడి విషయంలో ఎవరి వాదనలు వారు చేయొచ్చు. కమాండర్-ఇన్-చీఫ్‌గా అధ్యక్షుడు ట్రంప్ గతంలో 'ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్' చేపట్టి ఇరాన్ అణు కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఇరాన్ తన పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయి. ఇరాన్ విషయంలో నైనా లేదా మరే ఇతర దేశం విషయంలోనైనా దౌత్యమే మొదటి ప్రాధాన్యత అని అధ్యక్షుడు ఎప్పుడూ స్పష్టంగా చెబు తుంటారు. అధ్యక్షుడు ప్రస్తుతం చాలా మందితో మాట్లాడుతు న్నారు. ముఖ్యంగా తన జాతీయ భద్రతా బందంతో చర్చిస్తున్నారు. ఇరాన్ విషయాన్ని అధ్యక్షుడు అత్యంత సీరియస్‌గా తీసుకున్నారు.

అమెరికా, దేశ ప్రజలకు ఏది అత్యుత్తమ ప్రయోజనకరం అనే అంశంపై ఆయన లోతుగా ఆలోచిస్తున్నారు. దాని ఆధారంగానే సైనిక చర్యపై ఆయన ఒక నిర్ణయానికి వస్తారు' అని శ్వేతసౌధం సెక్రెటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు.

సబ్‌మెరైన్ల తయారీలో చైనా ముందంజ

న్యూయార్క్ : జలాంతర్గాముల నిర్మాణాన్ని చైనా గణనీయంగా పెంచిందని అమెరికా పరిశోధన సంస్థ ఐఐఎస్ఎస్ పేర్కొంది. తద్వారా సముద్ర జలాల్లో అమెరికాకు సవాళ్లు విసురుతోందని వెల్లడించింది. కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ సముద్ర జలాలపై యూఎస్ అమెరికా ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇప్పుడు ఆ ఆధిపత్యానికి చైనా సవాల్ విసురుతోంది. అణుశక్తి జలాంతర్గాముల తయారీలో ఆ దేశ అధ్యక్షుడు జింగ్‌పింగ్ వ్యూహాత్మకంగా దూసుకుపోవడమే ఇందుకు కారణం. గత ఐదేండ్లుగా ప్రపంచంలో అమెరికా సహా ఏ దేశానికి సాధ్యం కానీ స్థాయిలో చైనా సబ్‌మెరైన్లను తయారు చేస్తోంది. చైనా తన న్యూక్లియర్ సబ్‌మెరైన్ల తయారీని భారీగా పెంచిందని, ప్రస్తుతం అమెరికా కంటే వేగంగా వీటిని సముద్రంలోకి ప్రవేశపెడుతోందని అమెరికాకు చెందిన అంతర్జాతీయ వ్యూహాత్మక అధ్యయన సంస్థ (ఐఐఎస్ఎస్) నివేదిక పేర్కొంది. ఈ మేరకు 'మిలిటరీ బ్యాలెన్స్ 2025' పేరుతో నివేదికను విడుదల చేసింది.

సెక్యూరిటీ టెండర్లలో నిబంధనల ఉల్లంఘన

సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెరా దుర్గ రాజ్



మందమర్రి ఫిబ్రవరి 20: (నేటి మనదేశమ్): మందమర్రి ఏరియాలో 90 మంది అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుల కేటాయింపు కోసం నిర్వహించిన టెండర్లలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెరా దుర్గ రాజ్ ఆరోపించారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అర్హత లేని సంస్థలకు టెండర్లు కట్టబెట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. మాధవ్ సెక్యూరిటీ సర్వీస్, తిరంగ సెక్యూరిటీ అండ్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ సంస్థలకు సరైన ధృవీకరణ పత్రాలు లేవని పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన మంత్రులు, నేతల అండతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఫైళ్లను వేగంగా కదిలిస్తున్నారని మండిపడ్డారు. ఎల్1 కాంట్రాక్టర్ టెండర్ డ్రా పద్ధతిలో ఎంపికైన తర్వాత హోమ్ డిపార్ట్మెంట్ కు చెందిన పసరా.లైసెన్స్ ను ఒక్క రోజులోనే సృష్టించి సమర్పించారని దుర్గ రాజ్ తెలిపారు. వర్క్ ఆర్డర్ తేదీలు, జిఎస్టి వివరాలు పొంతన లేకుండా ఉన్నాయని, ఈఎస్ఐ, పిఎఫ్ బిల్లులు, బ్యాంక్ స్టేట్మెంట్లను నిశితంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఎల్2 కాంట్రాక్టర్ కు సంబంధించి ఫైనాన్షియల్ ఇయర్ లో ఒక నెల తక్కువగా ఉందని, పసరా లైసెన్స్ వచ్చి రెండు నెలలు కూడా కాకముందే ఏడాది అనుభవం ఉన్నట్లు పత్రాలు ఎలా సమర్పిస్తారని ప్రశ్నించారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ రెగ్యులేషన్ యాక్ట్ 2005 ప్రకారం లైసెన్స్ రాకముందు చేసిన పని అనుభవంగా చెల్లదని స్పష్టం చేశారు. కొన్ని సంస్థల వద్ద పని చేయకపోయినా చేసినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించారని ఆరోపించారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, పూర్తిస్థాయి డాక్యుమెంట్లు ఉన్న వారికే టెండర్ కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో మందమర్రి జనరల్ మేనేజర్ తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టాలని వేడుకున్నారు.

మందమర్రి పట్టణంలో కుంపు కరాటే పోటీలు.

మందమర్రి ఫిబ్రవరి 20: (నేటి మనదేశమ్): మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ శ్రీకృష్ణ గార్డెన్స్ లో తొమ్మిదవ తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంపు కరాటే పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రంగు శ్రీనివాస్ తెలిపారు. మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ యువతకు దేహదారుఢ్యం తో పాటు వ్యాయామం స్వీయ రక్షణ పొందేందుకు కుంపు కరాటే క్రీడల ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. యువతలో ఆత్మరక్షణ విశ్వాసం పెంపొందాలంటే క్రీడల్లో నైపుణ్యం సాధించాలని ఆ ఉద్దేశంతోనే మందమర్రి పట్టణంలో ఈనెల 22న తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంపు కరాటే పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పాల్గొని క్రీడాకారులకు అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో హరికృష్ణ రంగు రమేష్ రమేష్ రాజు రామ్మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

రాయన్న పేటకు రహదారి మోక్షం కల్పించాలి

ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేసిన ..ఆదివాసీలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఫిబ్రవరి 20: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధి మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆదివాసి గిరిజన గ్రామం రాయన్నపేటకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం నాడు ఆదివాసీలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ రాయన్నపేట ఆదివాసి గ్రామానికి సంబంధించి మణుగూరు రైల్వే స్టేషన్ నుండి కాలిబాట ఉన్నదని వాహనాల రాకపోకులకు చాలా ఇబ్బంది అవుతోందని వర్షాకాలంలో వీరి కష్టాలు చెప్పనలవి కాదన్నారు నడక కూడా ఇబ్బంది అవుతొందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో రహదారి నిర్మాణానికి ఐటీడీఏ భద్రాచలం వారు ముప్పయి లక్షలు నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు చేసి సంవత్సరం పైగా దాటిందని రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని మరలా ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ తో మాట్లాడి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు అదేవిధంగా గ్రామానికి విద్యుత్ సౌకర్యం త్రాగునీటి వసతి కల్పించాలని కూడా రానున్న వేసవి నేపథ్యంలో ఇతర ఆదివాసి గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని ముందస్తు చర్యలు చేపట్టాలని అలాగే రహదారి విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేని కోరినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఏనిక బాలకృష్ణ, రాయన్నపేట గ్రామ పెద్దలు గుండి భీమా, కుంజా రమేష్,కుంజా కుమార్, పవన్, కిషోర్, దేవేందర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరులో ప్రముఖ న్యాయవాది... పగిడిపల్లి సూర్యం మృతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఫిబ్రవరి 20: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు: ప్రముఖ న్యాయవాది పగిడిపల్లి సూర్యం అనారోగ్య సమస్యలతో ఖమ్మంలోని మమతా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ పరమపదించారు. ఆయన మృతి వార్త మణుగూరు న్యాయవాదుల వర్గాలలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. మృదుస్వభావి, క్రమశిక్షణ గల న్యాయవాదిగా పేరు పొందిన సూర్యం గారు న్యాయరంగంలో విశిష్ట సేవలు అందించారు. ఆయన మరణంపై తోటి న్యాయవాదులు, స్నేహితులు, సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

యువ నాయకుడికి టికెట్ దక్కేనా...? పదేళ్ల కష్టానికి, పార్టీకి చేసిన కృషికి ఫలితం దక్కేనా...?

- అన్నా అంటే ఆపదవైపు చూసే చిన్నాగా గుర్తింపు జడ్పీటీసీ రేసుకై బుడిబుడి అడుగులు వేస్తున్న బీసీ బిడ్డ ...!!

- స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాలో టికెట్ బిజం పడనుందా....?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 20 (నేటిమన దేశమ్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎంపీటీసి, జడ్పీటీసీ ఎన్నికలు త్వరలో జరగనున్న తరుణంలో భద్రాచలం జడ్పీటీసీ స్థానంపై యువనాయకులకు సంబంధించి కొత్తపేర్లు తెరమీదకు రావడంతో స్థానిక యువతలో జోష్ నింపుతుంది. వివరాల్లోకి వెళ్తే ,భద్రాచలం జడ్పీటీసీ రిజర్వేషన్ గతంలో ఎస్ టి , ఎస్ సి, రిజర్వేషన్ అవడంతో గిరిజన దళిత బిడ్డకు అవకాశం వచ్చింది. అయితే తెలంగాణా ప్రభుత్వం బీసీలకు మారుతున్న రాజకీయ, స్థానిక రిజర్వేషన్ల ప్రక్రియతో ఎస్టి రిజర్వ్'గా ఉన్న ఈ స్థానం 'బీసీ' లకు 42% కేటాయించే క్రమంలో బీసీ రిజర్వడ్ గా మారే సూచనలు ఉన్నాయంటూ పలువరు రాజకీయ నిపుణులు అభిప్రాయపడటంతో, ఇక్కడి బీసీ నాయకులు కన్ను స్థానిక జడ్పీటీసీ పీఠంపై పడినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం జిల్లా స్థాయిలో శ్రమిస్తూ, పార్టీ ఆదేశాలు, పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఇటు నియోజకవర్గ స్థాయిలో అటు జిల్లా స్థాయిలో పార్టీ ఇచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తూ, యువత ప్రేరణతో తన మార్క్ రాజకీయాన్ని ప్రదర్శిస్తూ యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా నాయకుడిగా, ఓవైపు భద్రాచలం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగడం తన బలమైతే...మరో వైపు బీసీ బిడ్డగా, బీసీ కార్డు తనకు కలిసోచ్చే అంశమని భావిస్తున్నా బీసీ బిడ్డ ఎడారి ప్రదీప్ కుమార్ సైతం కలిసోస్తే జడ్పీటీసీగా నిలబడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నట్టు వార్తలు బయటకు వినిపిస్తున్నాయి. అయితే ప్రదీప్ కి తన పనితీరుతో పార్టీ అధిష్టానం నుండి క్లియరెన్స్ ఉండటం, రాష్ట్ర యువజన విభాగం నుండి తోడ్పాటు కలగడం, అలాగే మరో పక్క స్థానిక కాంగ్రెస్ పెద్దలు పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ఆశీస్సులు, తెల్లం వెంకట్రావు సహకారం అలాగే పొదేం వీరయ్య చేయూత కలిసోచ్చే అంశంగా భావించొచ్చు. అయితే ఈ స్థానంపై పార్టీకి చెందిన బడా నాయకుల కన్నులు సైతం వీక్షిస్తున్నాయని, కానీ ఎవరు నిలవాలన్నా స్థానిక రిజర్వేషన్లే ప్రధాన అజెండాగా నిలవానున్నాయి. మరి ఈ కుర్చీ యొక్క రిజర్వేషన్ స్థానం మారుతుందా లేక పాత పద్ధతిలోనే మరోసారి పురుడుపోసుకుంటుందా అనేది ఇప్పుడు చర్చంశంగా మారింది అయితే, ఎట్టి పరిస్థితిల్లో బీసీ రిజర్వేషన్ వస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తున్న బీసీ బిడ్డ ఆశలు నేరువేరుతాయా లేదా అనేది త్వరలో జరిగే రిజర్వేషన్ల ప్రక్రియ అంశంపై ఆధారపడి ఉంటుంది.

ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి పంటలను సందర్శించిన కలెక్టర్... జితేష్ వి పాటిల్

కలెక్టర్ కు స్వాగతం పలికిన మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి
ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు పెరగాలి ఎమ్మెల్యే పాయం
ఆదర్శ రైతు దంపతులను సన్మానించిన కలెక్టర్
ఆర్గానిక్ పంటలు అద్భుతం ఏడీఏ తాతారావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఫిబ్రవరి 20: బూర్గంపహాడ్ (నేటి మన దేశమ్ ప్రతినిధి) బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామ ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి, మేడిపల్లిఉదయ్, పోతిరెడ్డి వెంకట్రాంరెడ్డి పంటలను జిల్లా కలెక్టర్ జితేస్ వి పటేల్ సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరిక మేరకు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ఆర్గానిక్ మిర్చిని మంగళవారం నాడు కలెక్టర్ కు అందజేయగా అట్టి మిర్చి నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేయుటకు నేడు శ్రీకారం చుట్టారు. ఆర్గానిక్ పంటల సాగు పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పలు సందర్భాల్లో రైతులతో ముచ్చటించినట్టు పోతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్గానిక్ వినియోగం వల్ల ఆరోగ్యంతో కూడిన ఆదాయం లభిస్తుందని అన్నారు. అదేవిధంగా రైతులు ఒక్క పంట మీదే ఆధారపడకుండా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పామ్ ఆయిల్, తేనెటీగల పెంపకం, చేపల పెంపకం వంటి మొదలగు అదనపు ఆదాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఆర్గానిక్ పంటలకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి ధర లభిస్తుందని అన్నారు. రైతులు ప్రాణాంతకమైన రసాయన ఎరువులను వీడి, సేంద్రీయ ఎరువులను వాడి అధిక దిగుబడులు సాధించాలని రైతులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీపురం, ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి దంపతులు, మేడిపల్లి ఉదయ్, ఎంపీడీవో జములారెడ్డి, తాసిల్దార్ ప్రసాద్, అగ్రికల్చర్ అధికారి ఏడీఏ తాతారావు, ఇంటెలిజెన్స్ అధికారి అంజిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాదం రమేష్ రెడ్డి తదితర రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ ఫిబ్రవరి 20: (నేటి మనదేశమ్): జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని తిర్యాణి మండలం చింతపల్లి గ్రామంలో గల గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీటి సమస్య లేకుండా నీటి లభ్యత ఉన్న ప్రాంతంలో బోర్ వెల్ ఏర్పాటు చేసే దిశగా గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వంట సమయంలో సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. డార్మెటరీ గదిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, డ్రైనేజీ వ్యవస్థ పకడ్బందీగా నిర్వహించాలని, మూత్రశాలలకు తలుపులు ఏర్పాటు చేయాలని, మురుగు కాలువల నిర్మాణాలకు అంచనా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. విధుల పట్ల సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసి మరోసారి ఆలస్యం కాకుండా చూసుకోవాలని తెలిపారు.

ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

కామారెడ్డి,ఫిబ్రవరి 20.(నేటి మనదేశమ్ ప్రతినిధి)ఆయిల్ పామ్? ఫార్మింగ్?కు రైతులు ముందుకు రావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. పాల్వంచ మండల కేంద్రంలో శుక్రవారం మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అత్యధిక లాభాలు తెచ్చే ఆయిల్ పామ్? ఫార్మింగ్?కు రైతులు ముందుకు రావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సూచించారు. పాల్వంచ మండల కేంద్రంలో శుక్రవారం హిందూస్తాన్ యూనిలివర్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్? ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పాల్వంచ మర్రి శివారులో మొక్కలు నాటారు. కామారెడ్డితో అనుబంధం ఉంది అన్నారుఅనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్?లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాతో తనకు చాలా అనుబంధం ఉందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రొడక్ట్స్ తయారు చేసే పెద్ద కంపెనీ హిందూస్తాన్ యూనిలివర్ కంపెనీ అని అందుకే ఈ జిల్లాలో ఆయిల్ పామ్? ఫార్మింగ్ బాధ్యత ఆ కంపెనీకి అప్పగించామన్నారు. రైతులు సంతోషంగా ఉండాలని, ఆ బాధ్యత కంపెనీ తీసుకోవాలని, రైతులకు సూచనలివ్వాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఆయిల్ పామ్? ఫార్మింగ్?లో ఇతర పంటలు కూడా వేసుకోవచ్చని మంత్రి తెలిపారు. రైతాంగానికి మేలు జరగాలని, ఈ పంటను వేసుకోవాలని రైతులకు సూచిస్తున్నామని తెలిపారు. రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రిని.. మంత్రి ఉత్తమ్, తాను కలిస్తే తెలుగు రాష్ట్రాల నుంచి దొడ్డు బియ్యం సేకరించలేమని చెప్పారని తెలిపారు. ఆయిల్ ఫాం ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో భాగంగ కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం నకు విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను పూల మొక్క అందించి స్వాగతం పలికిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లా ఎస్ పి రాజేష్ చంద్ర అనంతరం ఆయిల్ ఫాం మొక్కలు నాటారు.

దోమకొండ నుంచి జేబీఎస్ కు ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభం

కామారెడ్డి,ఫిబ్రవరి 20.(నేటి మనదేశమ్ ప్రతినిధి)షబ్బీర్ అలీ సూచన మేరకుదోమకొండ నుంచి జేబీఎస్ కి శుక్రవారం కామారెడ్డి ఆర్టీసీ డిపో వారు ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 5:40 నిమిషాలకు దోమకొండ నుంచి జెబీఎస్ కు బయలుదేరుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. పెద్ద మల్లారెడ్డి, రామాయంపేట మీదుగా జేబీఎస్ కు 8:30 గంటల వరకు చేరుకుంటుందని అన్నారు. ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభించినందున మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిర్మల్ గౌడ్ ఈ బస్సు కండక్టర్ సుభాష్ రెడ్డి, డ్రైవర్ పర్వయ్యలను శాలువతో సన్మానించారు. గతంలో హైదరాబాద్ కు బస్సు నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తాను తీసుకెళ్లానని అయన అన్నారు. షబ్బీర్ అలీ సహకారంతో ఎక్స్ప్రెస్ సర్వీస్ ప్రారంభించినందున రవాణా శాఖ మంత్రి, ఆర్టీసీ ఆర్ఎం, డిపో మేనేజర్లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఈ అవకాశం మును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు కటికే శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు. దోమకొండ నుంచి జెపిఎస్ బస్సు ప్రారంభమైనందున ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.

జుక్కల్లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

కామారెడ్డి,ఫిబ్రవరి 20.(నేటి మనదేశమ్ ప్రతినిధి)జుక్కల్ లో ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశం ఘనంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషికి ఫలితం, ఈ కార్యక్రమంలో డిసిసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితో ఇంద్రమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న కురుమ దస్తయ్య గృహప్రవేశం కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా డిసిసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేయడంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషి అభినందనీయం అన్నారు.

జిల్లా స్థాయి రహదారుల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం

మాదకద్రవ్యాల అరికట్టుకు కట్టుదిట్ట చర్యలు...
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, (నేటి మనదేశమ్), జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జాతీయ రహదారి 30లో చంద్రుగొండ మండలం తిప్పనపల్లి యూ-టర్న్ వద్ద ఐదు ప్రమాదాలు నమోదైన నేపథ్యంలో వాటి కారణాలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్రీ ఇంక్లైన్, అశ్వరావుపేట, నారావారిగూడెం, ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపం, సుజాతనగర్, చుంచుపల్లి, అశ్వాపురం, మణుగూరు, దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటివరకు 24 ప్రమాదాలు నమోదైనట్లు వెల్లడిస్తూ, వాటి కారణాలను విశ్లేషించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మణుగూరు, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా లైన్స్, సైన్ బోర్డులు, సూచికల ఏర్పాటు కోసం అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి నెల జిల్లాలో నమోదవుతున్న ప్రమాదాల వివరాలను పోలీస్, రవాణా మరియు వైద్యశాఖల సమన్వయంతో సేకరించి నేషనల్ హైవే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలలో మృతిచెందిన వారి వివరాల ఆధారంగా అత్యవసర వైద్యసేవలను బలోపేతం చేయాలని సూచించారు. అశ్వరావుపేట పరిధిలో అంబులెన్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దమ్మపేట, అల్లపల్లి, అన్నపురెడ్డిపల్లి రహదారులపై బోలార్డుల ఏర్పాటు, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందు జిల్లా వ్యాప్తంగా రహదారుల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మణుగూరు ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చే పనులు తక్షణం చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌సిసి విద్యార్థులతో నెలలో రెండుసార్లు రహదారి భద్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో ఓవర్ స్పీడ్ వల్ల జరిగే ప్రమాదాలపై వీడియో ఆధారిత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రహదారి నిర్మాణాలకు పెండింగ్‌లో ఉన్న అటవీ శాఖ అనుమతులపై నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద అత్యాధునిక సాంకేతిక పరికరాలతో నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన యంత్రాల ఏర్పాటుపై నివేదికలు సమర్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి డి-అడిక్షన్ సెంటర్లకు తరలించి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏరియా ఆసుపత్రుల్లో డి-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు చర్యలు చేపట్టాలని, తొలి దశలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని జిల్లా రవాణా శాఖ అధికారి, పోలీస్ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో హుండీ చోరీ కేసు ఛేదనం
- పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తతతో నిందితుడు అరెస్ట్

అప్రమత్తంగా వ్యవహరించిన సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసలు
చోరీకి ఉపయోగించిన సామగ్రి, నగదు స్వాధీనం
వివరాలు వెల్లడించిన తాడ్వాయి ఎస్ఐ వై. నరేష్

కామారెడ్డి,ఫిబ్రవరి 20.(నేటి మనదేశమ్ ప్రతినిధి) తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఉన్న శబరీ మాత ఆశ్రమానికి ఎదురుగా ఉన్న కొండపై గల హనుమాన్ దేవాలయంలో జరిగిన హుండీ చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. తేదీ 19.02.2026 ఉదయం సుమారు 04.00 గంటల సమయంలో తాడ్వాయి గ్రామంలోని శబరీ మాత ఆశ్రమానికి ఎదురుగా ఉన్న కొండపై గల హనుమాన్ దేవాలయంలో చోరీ ఘటనపై పూజారి శీతారాందాస్ త్యాగి, తాను తేదీ 18.02.2026 రాత్రి దేవాలయాన్ని తాళం వేసి మరుసటి 19.02.2026 ఉదయం దేవాలయాన్ని తెరవడానికి వెళ్లగా, దేవాలయం ముందు ఉన్న ఇనుప హుండీ తాళం పగులగొట్టి ఉన్నదని, అందులో ఉన్న కొంత నగదును దొంగిలించారని ఇచ్చిన ఫిర్యాదుపై తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు వివరాల్లోకెళ్తే: తేది 20.02.2026 ఉదయం హోం గార్డ్ బాలాజీ మరియు పోలీస్ కానిస్టేబుల్ అనిల్ గ పెట్రోలింగ్ విధుల్లో భాగంగా తాడ్వాయి గ్రామ పరిధిలో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండటం గమనించి వెంటనే వెంబడించి పట్టుకున్నారు. విచారణలో అతను పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పాటు అతని షర్ట్‌పై తాజాగా ఉన్న కలర్ గుర్తించడం వల్ల మరింత అనుమానం కలిగింది. అతనిని పోలీస్ స్టేషన్‌కు తరలించి సాంకేతిక ఆధారాలతో పరిశీలించగా, అతని పేరు గోడండ్ల పావులు, రాంపూర్ గ్రామం, లింగంపేట మండలానికి చెందినవాడని గుర్తించారు. తదుపరి విచారణలో, తాడ్వాయి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో 18/19.02.2026 రాత్రి హుండీ చోరీ చేసినట్లు మరియు మళ్లీ చోరీ చేయడానికి వచ్చిన సమయంలో పోలీసులకు పట్టుబడ్డట్లు ఒప్పుకున్నాడు. అలాగే నిందితుడు గతంలో ఎల్లారెడ్డి మరియు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు దేవాలయ హుండీ చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఇటీవల తేది 28.01.2026న పాత కేసులో బెయిల్‌పై విడుదలైనట్లు కూడా విచారణలో వెల్లడైంది.

అరెస్ట్ మరియు స్వాధీనం: నిందితుడు గోడండ్ల పావులను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు: దొంగతనానికి ఉపయోగించిన ఐరన్ రాడు పగులగొట్టిన హుండీ తాళంరూ. 200/- నగదు కలర్ మరకలు ఉన్న షర్ట్ పెట్రోలింగ్ విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించి, నిందితుడిని వెంటనే పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన హోం గార్డ్ బాలాజీ మరియు పోలీస్ కానిస్టేబుల్ అనిల్ ని జిల్లా ఎస్పీ అభినందించినట్లు తాడ్వాయి ఎస్ఐ నరేష్ తెలిపారు.

ఇల్లందు మండలం బోయి తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహణ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, (నేటి మనదేశమ్), ఇల్లందు మండలం బోయి తండాలో నేడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తండా వాసులు సంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి, సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. కలెక్టర్ చేతుల మీదుగా భోగ్ కార్యక్రమం నిర్వహించబడగా, అనంతరం అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. యువత చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత భవిష్యత్తు అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతమైన ఈ తండాలో విద్యావంతులు ఎదగడం ప్రశంసనీయమని, ఉన్నత విద్య సాధించిన వారిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందాలని సూచించారు. తమ తండాకు జిల్లా కలెక్టర్ పర్యటనపై తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డా. బన్సీ, డా. సునీంద్ర, డా. రామ్ నివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో రాణించిన విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ ఫిబ్రవరి 20: (నేటి మనదేశమ్): హైదరాబాద్ లో ఈ నెల 17వ తేదీన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో రాణించిన జిల్లా విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆటల పోటీలలో పాల్గొని జిల్లా జట్టు 2వ స్థానం సాధించినందున విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్ షీల్డ్ లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఇండోర్, అవుట్ డోర్ ఆటల పోటీలలో పాల్గొని జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. ఈ సాధనలో తమ వంతు పాత్ర పోషించిన ప్రతి ఒక్కరు అభినందనీయులని, మునుముందు జిల్లా పేరును ముందు వరసలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల స్పోర్ట్స్ ఇన్చార్జి శాంతి కుమార్, ఐ ఈ ఆర్ పి లు సతీష్, సుజాత, రమణ, ప్రత్యేక విద్యావేత్త మహేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ ఫిబ్రవరి 20: (నేటి మనదేశమ్): ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని తిర్యాణి మండలం చింతపల్లి గ్రామంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు పట్టిక, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విదల పట్ల సమయపాలన పాటించాలని, ఆలస్యంగా వచ్చేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అవసరమైన ఔషధ నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్యా బోధన తీరు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి అంజయ్యను ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా అదనపు తరగతి గదులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాడిచెట్టు ప్రమాదాల్లో గాయపడిన గీత కార్మికులకు అప్పన్న హస్తం

డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ అండ
గత పది రోజుల్లో గాయపడిన ముగ్గురు గీత కార్మికులకు వైద్య సేవలు
గీత కార్మికుల కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ పెద్దన్న లాగా ఉంటున్న డాక్టర్ రాజశేఖర్ గౌడ్

ఖమ్మం, ఫిబ్రవరి 20: (నేటి మనదేశమ్): తాడిచెట్టు ఎక్కి జీవనోపాధి కొనసాగించే గీత కార్మికుల జీవితాలు ప్రతి రోజు ప్రమాదాలతో నిండినవే. అలాంటి క్లిష్ట సమయంలో ప్రమాదవశాత్తు గాయపడిన కార్మికులకు అండగా నిలుస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్. వైరా మండలం గొల్లినపాడు గ్రామానికి చెందిన మడిపల్లి శ్రీను అనే పేద గీత కార్మికుడు తాడిచెట్టు పై నుంచి జారి కిందపడటంతో రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఆ కుటుంబం ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో వైద్యం ఎలా చేయించాలో ఆందోళనలో ఉండగా, డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ముందుకొచ్చి పూర్తిగా ఉచిత వైద్యం అందిస్తానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ "మీకు నేను అండగా ఉంటాను" అంటూ భరోసా నింపారు. గత పది రోజుల్లోనే ముగ్గురు గీత కార్మికులు తాడిచెట్టు ప్రమాదాలకు గురవ్వడం ఆందోళన కలిగించే విషయం. గత నెలలో చిన్న మండవ గ్రామానికి చెందిన సిహెచ్ సీతయ్యకు, ఈ నెలలో జలగం ఉపేందర్‌కు కూడా ఆయన వైద్య సహాయం అందించారు. ఇప్పుడు మడిపల్లి శ్రీనుకు సైతం పూర్తి స్థాయిలో చికిత్స అందించేందుకు ముందుకు రావడం గీత కార్మికుల కుటుంబాల్లో ఆశాజ్యోతి రేపుతోంది. "ఎవరైనా తాడిచెట్టు ప్రమాదంలో గాయపడితే నా వంతు సహాయం తప్పకుండా ఉంటుంది. వారికి మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తాను" అని డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తెలిపారు. గీత వృత్తి ఆధారంగా కుటుంబాలను పోషిస్తున్న కార్మికులకు పెద్దన్నలా నిలుస్తూ, ఆపదలో అండగా నిలవడం ద్వారా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.

ప్రతిభ ఎవరి సొత్తు కాదు

స్టేట్ బహుమతి అందుకున్న, బిబిపేట మండల నివాసి నాంపల్లి

కామారెడ్డి,ఫిబ్రవరి 20.(నేటి మనదేశమ్ ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రానికి చెందిన, ఎం నాంపల్లి. రాష్ట్రస్థాయి విద్యుత్ శాఖ, ఖమ్మం జిల్లాలో, నిర్వహించి నటువంటి, (టీజీ ట్రాన్స్కో.) (టిజీ ఎస్పీడీసీఎల్) (టీజీ ఎన్పీడీసీఎల్) సంయుక్తంగా నిర్వహించిన, విద్యుత్ కళాకారుల కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించాయి. ఇట్టి ప్రోగ్రాంలో పాల్గొన్నటువంటి ఎం.నాంపల్లి కి,(స్టేట్ సూపర్ డైలాగ్స్) (మోనో యాక్షన్ మెన్,) విభాగంలో,ఎస్.ఈ. ఖమ్మం సర్కిల్ చేతుల మీదుగా బహుమతి అందజేత, రాష్ట్రస్థాయి తృతీయ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులు నాంపల్లి మాట్లాడుతూ, తెలంగాణ విద్యుత్తు రంగంలో,నిర్వహించి నటువంటి ఇట్టి కార్యక్రమంలో బహుమతి రావడం చాలా ఆనందంగా ఉందని, విద్యుత్ కార్మికులు నిరంతర విద్యుత్తు అందించడంతోపాటు, సాంస్కృతిక రంగంలో కూడా ముందంజలో ఉంటారనడానికి నిరూపించుకునే అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉందని వారన్నారు.

అంగడి బజార్ ప్రాంతంలో ఉన్నటువంటి జామ మసీదులో నూతన కమిటీ ఎన్నిక

మందమర్రి ఫిబ్రవరి 20: (నేటి మనదేశమ్): మందమర్రి అంగడి బజార్ ప్రాంతంలో ఉన్నటువంటి జామా మసీద్ నూతనంగా ఎంపికైన కమిటీ ప్రెసిడెంట్ రహమద్ ఖాన్ వాయిస్ ప్రెసిడెంట్ ఎండీ ఖాదర్ లను తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎండి అబ్బాస్ శాలువాతో సత్కరించడం జరిగింది వాళ్ళిద్దరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జామ మసీద్ ఇమామ్ అబ్దుల్ సమద్ మరియు ఎండి అన్వర్ మజార్ సలావుద్దీన్ ఎండీ అహమ్మద్ మున్వర్ బాబా ఎండి అబ్బు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

కామారెడ్డి,ఫిబ్రవరి 20.(నేటి మనదేశమ్ ప్రతినిధి) జుక్కల్ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరైన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా నూతనంగా నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com